# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :139 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 27-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఢిల్లీలో భారీ వర్షం.. నదులను తలపిస్తున్న నగరి

న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీ ని భారీ వర్షం ముంచెత్తింది. రాజధాని ప్రాంతంలో శుక్రవారం ఉదయం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఢిల్లీలోని నౌరోజీ నగర్, భికాజీ కామా ప్లేస్, మార్గం, ఆశ్రమం, ఆనంద్ విహార్, మలై మందిర్ ఏరియా సహా నోయిడాలోని అనేక ప్రాంతాల్లో తెల్లవారుజామున వర్షం కురిసింది. దీంతో నగరం మొత్తం జలమయమైంది. లోతట్టు ప్రాంతాలకు భారీగా వర్షం నీరు వచ్చి చేరింది. ప్రధాన అన్ని నాడులను తలపిస్తున్నాయి. ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.కాగా, రాబోయే రెండు గంటల్లో రాజధానిలో భారీ వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (IMD) ప్రదర్శించింది. అదేవిధంగా జులై 28వ తేదీ వరకు రాజధానిని వర్షాలు ముంచెత్తే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఈ వర్షం కారణంగా ఢిల్లీలో గాలి మెరుగైంది. కేంద్ర కాలుష్య మండలి ప్రకారం.. ప్రస్తుత రాజధాని నియంత్రణలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 50గా ఉంది.

## అప్పుడు మేం కుమ్మక్కయ్యమన్నారు.. మరి ఇప్పుడేమంటారు?



హైదరాబాద్: నీతి అయోగ్ సమావేశం బహిష్కరణపై కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరిని కేటీఆర్ (కేటీఆర్) నిలదీశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ప్రధాని మోదీతో సమావేశాన్ని నాడు కేసీఆర్ బాయ్‌కాట్ చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టిందని, ఇరువురు కుమ్మక్కయ్యారని ఆరోపించారని చెప్పారు. మరి ఇప్పుడు నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాని రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించడంపై కాంగ్రెస్ ఏం చెబుతుందని ప్రశ్నించారు. ప్రధాని మోదీని చోటే భాయ్ ఎందుకు కలవడం లేదు?, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడాలని ఎందుకు అనుకోవడం లేదని ఎక్స్ వేదికగా నిలదీశారు.తెలంగాణ పట్ల కేంద్రం అనుసరిస్తున్న పక్షపాత వైఖరికి నిరసనగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు అప్పటి సీఎం కేసీఆర్ గతంలో పీసీసీ అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానిని నిలదీయడానికి నీతి అయోగ్ సమావేశం ఒక మంచి అవకాశమని వాదించారు. ఆ సమావేశానికి సీఎం కేసీఆర్ వెళ్లాలని డిమాండ్ చేశారు. అదే రేవంత్‌రెడ్డి ఇప్పుడు సీఎంగా కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు బుధవారం శాసనసభలో ప్రకటించిన విషయం తెలిసిందే.

### కేసీఆర్ అప్పుడు ఎందుకు బహిష్కరించారు

నీతి అయోగ్‌లకు కేంద్రం విలువ ఇవ్వనప్పుడు ఆ సమావేశానికి వెళ్లడంలో అర్థం లేదనే బహిష్కరిస్తున్నట్టు రెండేండ్ల కిందట సీఎం కేసీఆర్ (ఆగస్టు 7, 2022)ప్రకటించారు. మిషన్ కాకకు రూ.5, మిషన్ కాకకు రూ.19,500 కోట్ల భగీరథకు రూ.19,500 కోట్ల తెలంగాణకు అందించిన నీతి అయోగ్ చేసిన వేల గ్రాతీయను కేంద్రం పట్టించుకోలేదు.. నిరసనగా నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు కేసీఆర్ వివరించారు. కేంద్రం వైఖరిని తప్పుపట్టాల్సిందిపోయి అప్పుడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్ నిర్ణయాన్నే తప్పుపట్టారు.

## దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల నిందితుడు సయ్యద్ మక్బూల్ మృతి

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు నిందితుడు సయ్యద్ మక్బూల్ (సయ్యద్ మక్‌బూల్) కనిపించాడు. సంచలనం సృష్టించిన 2013 నాటి దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో నిందితుడైన ఇండియన్ ముజాయుద్దీన్ ఉగ్రవాది మక్బూల్ చర్లపల్లి జైలులో ఖైదీగా ఉన్నాడు. కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నెల రోజుల క్రితం గుండె ఆపరేషన్ జరిగింది. అయితే పరిస్థితి దెబ్బతినడంతో ఆరోగ్యం క్షీణించింది. దీంతో గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు చర్లపల్లి జైలు అధికారులు గుర్తించారు.అతనిపై పలు బాంబుదాడుల్లో సయ్యద్ మక్బూల్ ప్రమేయం ఉన్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. ఈ కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. అయితే దిల్‌సుఖ్ నగర్ బాంబు పేలుళ్ల కేసు విచారణ నిమిత్తం ట్రాన్సిట్ వారెంట్‌పై పోలీసులు అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అప్పటి చర్లపల్లి జైలులో శిక్షనుంచి అనుభవిస్తున్నారు.

### అది 2013.. ఫిబ్రవరి 21న సాయంత్రం 6.45 గంటలు..

2013 ఫిబ్రవరి 21న సాయంత్రం 6.45 దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆనంద్ టిఫిన్స్‌తోపాటు రూట్ నంబర్ 107 బస్టాప్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగాయి. ఈ పేలుళ్లలో 17 మంది మరణించారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసును మూడేండ్లపాటు దర్యాప్తు చేసిన ఎన్ఐఏ.. 157 మంది సాక్ష్యాలను నమోదు చేసింది. ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థ



ఈ పేలుళ్లకు అనుమానం కలిగింది. అసదుల్లా అఖ్తర్, వకాస్, తెహసీన్ అఖ్తర్, యాసిన్ భత్కల్, ఎజాజ్ షేక్, మక్బూల్‌ను దోషులుగా తేల్చింది. ప్రధాన నిందితుడైన భత్కల్ పాక్‌లో తలదాచుకోగా.. మిగిలిన నిందితులు చర్లపల్లి జైలులో ఉన్నారు.మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సయ్యద్ మక్బూల్ బాంబులు తయారు చేసేవాడు. ఇండియన్ ముజాహిదీన్ వ్యవస్థాపకుడు ఆజం ఘోరీకి సన్నిహితుడిగా అతనికి పేరుంది. 2006లో వారణాసి, 2007లో ముంబై వరుస పేలుళ్లు, 2008లో జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్, బెంగళూరుతోపాటు దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల వెనుక అతని పాత్ర ఎన్ఐఏ సాధించింది.

## విస్తరణ జరిగితే విస్ఫోటనమేనా ?!

హైదరాబాద్,ఆషాడమాసం వెళ్లి శ్రావణమాసం రావడానికి మిగిలింది 9 రోజులు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కూడా అప్పటికి 9 నెలలు అవుతుంది. అప్పటికయినా ప్రభుత్వంలో మిగిలిపోయిన ఆరు మంత్రి పదవులను భర్తీ చేసే వ్యవహారం తేలుతుందా ? లేదా ? అని అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండడం, మంత్రి పదవులు తక్కువగా ఉండడంతో ఈ వ్యవహారం కొలిక్కి రావడం లేదు. అదే సమయంలో బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేలను ఆకర్షించేందుకు కూడా ఈ ఖాళీలను భర్తీ చేయడం లేదని రాజకీయ వర్గాలలో వినిపిస్తున్న మాట. బీఆర్ఎస్ నుండి ఇప్పటి వరకు 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎల్పీ విలీనం కావాలంటే మరో 16 మంది చేరాలి. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు.పార్టీలో చేరమని అడిగితే ఎక్కువ మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమకు మంత్రి పదవి మాత్రమే కావాలని షరతులు పెడుతున్నట్లు సమాచారం. ఇది కాకుండా ఇప్పటి వరకు చేరిన వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, చేరిన తర్వాత పట్టించుకోవడం లేదన్న వార్తల నేపథ్యంలో చేరికలకు గ్యాప్ ఏర్పడినట్లు చెబుతున్నారు.బీఆర్ఎస్ నుండి అందరికన్నా ముందు చేరిన దానం నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీగా కూడా పోటీ చేసి ఓడిపోయాడు. అయితే తాను మంత్రి పదవి హామీతోనే కాంగ్రెస్ లో చేరానని లేకుంటే ఎంపీకి ఎందుకు పోటీ చేస్తానని అంటున్నట్లు తెలుస్తుంది. జంటనగరాల నుండి మంత్రుల ప్రాతినిధ్యం లేకపోవడంతో పాటు మైనారిటీ మంత్రి కూడా లేని నేపథ్యంలో దానంతో పాటు, ఇటీవల కంటోన్మెంట్ నుండి గెలిచిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మంత్రి పదవి ఆశిస్తున్నారు.ఇక సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ తనను ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి తాను నమ్మకంగా ఉన్నానని, పలుమార్లు పోటీ చేశానని, ఇటీవల కేవలం 2037 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయానని మైనారిటీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని, కార్పోరేషన్ అక్కర్లేదని ఫిరోజ్ ఖాన్ అంటున్నట్లు తెలుస్తుంది. ఇదే సమయంలో క్రికెటర్ అజారుద్దీన్ కూడా పదవిని ఆశిస్తున్నాడు. అయితే దానం రోజూ సీఎం రేవంత్ ఇంటికి వెళ్తున్నా ఈ మధ్య కాలంలో అసలు కలవడం లేదని తెలుస్తుంది.ఇక ఎస్టీ కోటాలో బాలూ నాయక్, వెడ్మ బొజ్జు, ముదిరాజ్ కోటాలో వాకిట శ్రీహరి, యాదవ కోటాలో బీర్ల అయిలయ్య మంత్రి పదవులు ఆశిస్తున్నారు. తనకు ఇచ్చిన హామీ ప్రకారమే కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఆ తర్వాత పెట్టిన షరతు ప్రకారం భువనగిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించిన నేపథ్యంలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. రాజగోపాల్ రెడ్డికి ఇస్తే తన సతీమణి పద్మావతికి ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టుబడుతున్నారు.ఇక నిజామాబాద్ నుండి సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ నుండి చెన్నూర్ ఎమ్మెల్యే వివేకం పదవులను ఆశిస్తున్నారు. వివేక్ తన బెర్త్ ఖాయం అని చెప్పుకుంటున్నారు. వివేక్ కుటుంబంలో ఇద్దరు ఎమ్మెల్యే, ఒక ఎంపీకి అవకాశం లభించిన నేపథ్యంలో పార్టీకి లాయల్ గా ఉన్న తనకు మంత్రి పదవి ఇవ్వాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పట్టుబడుతున్నాడు.ఇక సీనియర్ల కోటాలో ఇబ్రహీంపట్నం నుండి మల్ రెడ్డి రంగారెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తదితరులు ఆశావాహుల్లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇంత మంది ఆశావాహులు ఉండగా బీఆర్ఎస్ నుండి వచ్చిన వారికి పదవులు ఇస్తే కాంగ్రెస్ లో కాకరేగడం ఖాయం అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మరి అసలు మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు జరుగుతుంది ? ఎవరికి అవకాశాలు దక్కుతాయి ? ఆ తర్వాత ఏం జరుగుతుంది ? అన్నది వేచిచూడాలి.

## చంద్రబాబువి గోబెల్స్ ప్రచారం..



అమరావతి : వైసీపీ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు గోబెల్స్ ప్రచారం మరియు మాజీ సీఎం వైఎస్ జగన్ (వైఎస్ జగన్) ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్న చంద్రబాబు(చంద్రబాబు) శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలను దాచి అసత్య ప్రచారంతో నమ్మే ప్రయత్నం చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని వైసీపీ మీడియాతో మాట్లాడారు.ఎన్నికల సమయంలో రూ. 14 లక్షల కోట్లు అప్పుచేశారని ఆరోపించిన టీడీపీ, గవర్నర్ ప్రసంగంలో రూ.10 లక్షల కోట్లు అప్పులని వినిపించారని దుయ్యబట్టారు. నిజానికి చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చే వరకు రూ. 5.18 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన రోజు రూ. 100 కోట్లు మాత్రమే నిలువ ఉందని గుర్తు చేశారు.మేనిఫెస్టో (మానిఫెస్టో) లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేశామని, డీబీటీ ద్వారా బటన్‌ను అవసరం రూ. 2.71 లక్షల కోట్లు లబ్ధిదారులకు జమ చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయవలసి వస్తుందన్న భయంతో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎందుకు ప్రవేశపెట్టడం లేదో వెల్లడించాలని జగన్ డిమాండ్ చేశారు.

### పిన్నెల్లి అమాయకుడు..

పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణుడు అమాయడని జగన్ పేర్కొన్నారు. అతడిపై అక్రమంగా కేసు బనాయించి జైలులో పెట్టారని. వినుకొండలో రషీద్ అనే వైసీపీ కార్యకర్తను దారుణంగా చంపివేశారని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొన్నారు. నారా లోకేష్ ఏకంగా రెడ్‌బుక్‌లో బెదిరింపులకు దిగారని. రాష్ట్రమంతా హోర్డింగులు పెట్టి ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలుచుకున్నారో చెప్పాలని వివరించారు.

## శామీర్ పేట్‌లో కారు బీభత్సం.. ముగ్గురు స్పాట్‌డెడ్

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లా షామీర్ పేట్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కారు వేగంగా వచ్చి అదుపుతప్పి డివైడర్ అవతల పడిపోయింది. ఈ యాక్సిడెంట్‌లో ముగ్గురు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.మజీద్ పురా చౌరస్తాలో కారు అతివేగంగా దూసుకొచ్చి పల్టీకొట్టింది. పక్కనే రోడ్డుపై ఉన్న ప్రైవేట్ బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో ఇన్నోవా కారులోని ముగ్గురు మరణించగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై నుంచి బస్సు, ఇన్నోవాకారును పక్కకు తొలగించారు. వేగంగా వచ్చిన ఇన్నోవా కారు బస్సును ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు అయింది.




ప్రమాదం సమయంలో కారులో ఐదుగురు ఉన్నట్లు తెలుస్తోంది. చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేసీఆర్ ను అంత మాట అనేశాడేంటి?



హైదరాబాద్,ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపక్షం నామమాత్రంగానే మిగిలిపోవడం, వైసీపీకి ఉన్న 11 మంది శాసనసభకు కూడా రాకపోవడంతో శాసనసభ సమావేశాల్లో రంజు లేకుండా పోయింది. మరోవైపు తెలంగాణ శాసనసభ సమావేశాలకు ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా హాజరవుతుండటంతో వాడీవేడీగా చర్చలు జరుగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్ర విమర్శలు, వాగ్యుద్ధాలు చోటు చేసుకుంటున్నాయి.తెలంగాణ శాసనసభ సమావేశాలు నిరవధికంగా వాయిదాపడ్డా ఈ వేడి తగ్గలేదు. తాజాగా మాజీ సీఎం కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ స్థానంలో తాను ఉంటే రాజకీయాల నుంచి తప్పుకునేవాడినని హాట్ కామెంట్స్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేస్తే కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని కోమటిరెడ్డి నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం వడ్డీలు కట్టవలసి వస్తోందని మండిపడ్డారు.గత 30 ఏళ్లలో ప్రస్తుత బడ్జెట్ అత్యుత్తమమైనదిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కేంద్రం సహకరించకున్నా.. అత్యుత్తమ బడ్జెట్ ను తీసుకొచ్చామన్నారు. గాడి తప్పిన రాష్ట్ర బడ్జెట్ ను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి పెద్దపీట వేశామని తెలిపారు. ఇన్నాళ్లూ వివక్షకు గురయిన దక్షిణ తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతు కూలీలకు ఇచ్చిన హామీని అమలు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ) తరహాలో తెలంగాణ ప్రజలకు స్కిల్ యూనివర్సిటీని అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.కాగా బీజేపీలో విలీనం కావడానికి బీఆర్ఎస్ ఆ పార్టీ నేతలతో చర్చలు జరుపుతోందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాంబుపేల్చారు. ఈ మేరకు తమకు సమాచారం ఉందని చెప్పారు. వంద శాతం బీఆర్ఎస్.. బీజేపీలో విలీనం అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ స్థానంలో తానుంటే రాజకీయాలకు గుడ్ బై చెప్పేవా నని హాట్ కామెంట్స్ చేశారు.కేంద్రంలో బీజేపీది కుర్చీ బచావో ప్రభుత్వమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిప్పులు చెరిగారు. నీతి అయోగ్ సమావేశాన్ని దక్షిణాది రాష్ట్రాలు బహిష్కరిస్తాయని స్పష్టం చేశారు.

## అగ్నిపథ్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి




ద్రాస్: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఇవాళ ప్రధాని మోదీ ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అగ్నిపథ్ స్కీమ్(అగ్నిపథ పథకం)ను విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ఆయన తప్పుపట్టారు. విపక్షాలు ఆర్మీని బలహీనపరుస్తున్నాయన్నారు. కొందరు వ్యక్తుల ఆలోచనలకు ఏమైందో తెలియడం లేదని, పెన్షన్ డబ్బులను ఆదా చేసేందుకు ఈ స్కీమ్‌ను ప్రవేశపెట్టినట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, కొత్త'గా రిక్రూట్ అయినవాళ్లకు.. పెన్షన్ అనే అంశం 30 ఏళ్లు అవుతోంది. ఆర్మీ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించామని, రాష్ట్రనీతి కోసం పనిచేస్తాం కానీ రాజనీతి కోసం కాదన్నారు.వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విధానం గురించి కూడా ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారం చేశాయని, తమ ప్రభుత్వమే ఆ స్కీమ్‌ను అమలు చేసిందన్నారు. వ'న్ ర్యాంక్ వ'న్ పెన్షన్ స్కీమ్ కింద మాజీ సైనికుల'కు 1.25 లక్షల కోట్లు చెల్లించారు. సర్కారును విమర్శిస్తున్న ఆ పార్టీలు.. యుద్ధ స్మారకం నిర్మించలేదన్నారు. బోర్డర్‌లో ఉంటున్న సైనికులకు అవసరమైనన్ని బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లను ఇవ్వలేకపోయినట్లు విమర్శించారు. ప్రతిపక్షాలు మన ఆర్మీని బలహీనపరుస్తున్నాయన్నారు.ఆర్మీ తీసుకున్న సంస్కరణల్లో అగ్నిపథ్ స్కీమ్ కూడా భాగమేనన్నారు. ఆర్మీ అంటే కేవలం రాజకీయవేత్తల'కు సెల్యూట్ చేయడం, పరేడ్‌ల్లో పాల్గొనడం అనే ఆలోచనలో కొందరు ఉన్నారని, కానీ ఆర్మీ అంటే 140 కోట్ల భారతీయుల నమ్మకం అని మోదీ అన్నారు. సైన్యాన్ని ఎప్పుడూ యవ్వనంగా ఉంచాల'న్న లక్ష్యంతోనే అగ్నిపథ్ స్కీమ్‌ను ప్రవేశ'పెట్టిన'ట్లు చెప్పారు. నిరంతరంగా ఆర్మీని యుద్ధం కోసం ఫిట్‌గా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దురదృష్టవశాత్తు.. దేశానికి సంబంధించిన సున్నితమైన పరిస్థితి రాజకీయం చేశారని విమర్శించారు. ఆర్మీలో వేల కోట్ల కుంభకోణాల'కు పాల్పడిన ఆ వ్యక్తులే ఇప్పుడు ఆర్మీని నిర్వీర్యం చేస్తున్నట్లు ప్రధాని చర్మపండితులు.

### గవర్నర్ కార్యాలయాలకు సుప్రీంకోర్టు నోటీసులు..

కేరళ (కేరళ), పశ్చిమ బెంగాల్ (పశ్చిమ బెంగాల్) రాష్ట్రాల గవర్నర్ కార్యాలయాలకు సుప్రీంకోర్టు (సుప్రీం కోర్టు) శుక్రవారం నోటీసులు జారీ చేసింది. తాము ప్రతిపాదించిన పలు బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో (బిల్లులు పెండింగ్ లో) ఉన్నాయని కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

## సంపాదకీయం

శనివారం 27-07-2024

# సొంత మెజారిటీ లేకున్నా తగ్గని దూకుడు

పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ బలం 303 నుంచి 240 సీట్లకు తగ్గిపోవడంతో ఇకపై పాలకపక్షం 'హిందుత్వ దూకుడు' మందగిస్తుందని రాజకీయ పండితులు గుర్తించారు. ఇక ప్రతిపక్షాలతో 'సహకార, సర్దుకుపోయే వైఖరి' అవలంబిస్తుందని దేశంలో ఎందరో ఆశించారు. అయితే, ప్రధాని మోదీ సాక్షిని ఎన్డీయే సర్కారు గత రెండున్నర మాసాలుగా తీసుకున్న నిర్ణయాలు, ఉత్తరాది నిర్దేశించిన బీజేపీ ప్రభుత్వాల తాజా విధానాలు పరిశీలిస్తే.. వారి అంచనాలు తప్పని స్పష్టమవుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధాని ప్రకటనలను గాని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గాని చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. సొంత బలం లేకున్నా బీజేపీ ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం ఏకపక్షంగా, 'హిందుత్వపక్షం'గా వ్యవహరిస్తోందనడానికి రెండు ప్రదర్శనలు చాలు. దాదాపు 60 ఏండ్లుగా ప్రశాంతంగా సాగుతున్న రెండు వ్యవహారాల్లో జోక్యం చేసుకోడానికి బీజేపీ ప్రయత్నించింది. ఉత్తరాఖండ్‌లోని గంగా నది నుంచి వేలాది మంది హిందువులు కావడి యాత్ర (కన్వర్ యాత్ర) పేరుతో ఏటా శ్రావణ మాసంలో కొంత మొత్తం నీటిని తీసుకుని సొంతూళ్లకు వెదురు కావిళ్లతో బయల్దేరతారు. ఈ యాత్ర మార్గంలో ఉత్తరాఖండ్, యూపీ, మధ్యప్రదేశ్‌లో రోడ్లకు ఇరువైపులా ఉండే హోటళ్ల యజమానుల పేర్లను ప్రదర్శించాలని ఆయా బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేశాయి. మార్గంలో వచ్చే పశ్చిమ యూపీ జిల్లాల్లో ముస్లింల జనాభా ఎక్కువ. అక్కడ హోటళ్ల యజమానుల్లో అత్యధికులు ముస్లింలే. రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులు రాగానే ఈ హోటళ్ల యజమానులు తమ పేర్లను రాసి బోర్డులు పెట్టారు. ముస్లిం యజమానుల పేర్లు చూసి హిందువులైన కావడి యాత్రికులు ఆ హోటళ్లలో తినకుండా పోవాలనేదే పాలకపక్షం లక్ష్యం. ముస్లిం వ్యాపారులు నష్టపోయి, హిందువులపై ద్వేషం పెంచుకుంటే బీజేపీకి లాభమనేది పాలకుల అంచనా. ఈ కావడి యాత్ర సమయంలో చాలా వరకు ఈ ఉత్తరాది హోటళ్లలో శాఖాహార భోజనమే విక్రయిస్తారు. ఎన్నో దశాబ్దాలుగా యజమానుల పేర్లున్న బోర్డులు లేకున్నా కావడి యాత్రికులు భోజనం చేస్తున్నప్పుడు.. 2024లో కొత్త నిబంధన ఏమొచ్చింది? అయితే ఈ ఏడాది పార్లమెంటు ఎన్నికల్లో ఉత్తరాది స్థానాల్లో ఓటర్లలో 'హిందువులు, ముస్లింలు' అనే స్పృహ అనుకున్నంత వరకు రాలేదు. పూర్వపు మత విద్వేషాలు మరచి, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు బీజేపీని ఓడించారు. ఈ ఏడాది, వచ్చే సంవత్సరం అనేక పశ్చిమ, ఉత్తరాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ కారణంగా దేశంలో మతవిద్వేషాలు, ముస్లిం వ్యతిరేకత పెంచేగడల్లో భాగంగా కావడి యాత్ర సందర్భంగా బీజేపీడూ లేని అడ్డగోలు ఉత్తర్వులు అమలు కోసం చూస్తున్నది. అయితే, ఈ కోర్టుపై స్టే విధించడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. బీజేపీ ప్రభుత్వాల ప్రకటనను ఎన్డీయే స్నేహితులైన జేడీయూ, ఎల్జేపీ, ఆర్ఎల్డీ తప్పుబట్టాయి. కేంద్ర ప్రభుత్వం మనుగడ లౌకి క మిత్రపక్షాలపై ఆధారపడిన బీజేపీ తన హిందుత్వ పోకడలను మరింతగా పెంచడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో యూపీలో బీజేపీ ఘోర పరాభవం ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు, మంత్రులతో కూడిన అసమ్మతివర్గానికి మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. ఈ కీలాటలు సద్దుమణిగేలా చేయాలని బీజేపీ కేంద్ర నాయకత్వం ఆర్ఎస్ఎస్‌ను అభ్యర్థించింది. అయితే, బీజేపీ పోకడలపై అనేక విషయాల్లో అభ్యంతరాలున్నా ఆర్ఎస్ఎస్‌కు యూపీ సంక్షోభంలో శాంతిదూతగా పనిచేయడం ఇష్టం లేదు. అందుకే శనివారం జరగాల్సిన సమావేశాన్ని కూడా ఆర్ఎస్ఎస్ రద్దు చేసుకుంది. ఈ నేపథ్యంలో సంఘ్ అగ్రలను శాంతింపచేసే నాయకుడి వ్యూహంలో భాగంగా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో కేంద్ర సిబ్బంది పాల్గొనేందుకు మార్గం సుగమం చేస్తూ జూలై 9న బీజేపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల ప్రవర్తనను నియంత్రించే నిబంధనలను సవరిస్తూ ఆఫీస్ మెమొరండం రూపంలో ఉత్తర్వులు విడుదల చేసింది. ఆర్ఎస్ఎస్‌ను సాంస్కృతిక సంస్థగానే బీజేపీ అభివర్ణిస్తుంది. అందుకే తాజా ఉత్తర్వులు సబబేనని బీజేపీ మంత్రులు వాదిస్తున్నారు. 1966, 1970, 1980లో జారీ అయిన ఆఫీస్ మెమొరాండంల నుంచి ఆర్ఎస్ఎస్ పేరును తొలగిస్తున్నట్లు ఇటీవల కేంద్రం ప్రకటించింది. అయితే 'ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 400కి మించి సీట్లు ఇవ్వండి' (అబ్ కీ బార్ చార్ చౌ పార్) అనే నినాదంతో 2024 పార్లమెంటు ఎన్నికల ప్రచారం ప్రారంభించిన బీజేపీకి భారత ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారు. నాలుగొందల సీట్లలో కాషాయపక్షాన్ని గెలిపిస్తే ప్రతిపక్షాలు చెబుతున్నట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల రద్దు సహా రాజ్యాంగాన్ని ఇష్టమొచ్చినట్లు మోదీ సర్కారు సవరిస్తుందనే భయంతో 240 సీట్లకే పరిమితం చేశారు. లోక్‌సభలో 63 సీట్లు తగ్గిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం తన హిందుత్వ దూకుడుకు స్వస్తి పలుకుతుందనే రాజకీయ పండితుల అంచనాలు తప్పని తాజా విధానాల ద్వారా కాషాయపక్షం నిరూపిస్తోంది.

# ఆదాయం అంతంతే.. అవసరాలు అనేకం..



హైదరాబాద్,కాంగ్రెస్ సర్కారుకు ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. ప్రతి నెల రూ.10 వేల కోట్ల మేరకు మాత్రమే పన్నుల రూపంలో ఆదాయం వస్తోంది. మరోవైపు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. కేంద్ర పన్నుల్లో వాటా కూడా చాలా తక్కువగా వస్తోంది. కానీ ఖర్చు మాత్రం రోజు రోజుకు పెరుగుతోంది. దీంతో కాంగ్రెస్ సర్కారు రోజు రోజుకు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నది. 2024 – 2025 ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండు నెలల కాలానికి సంబంధించిన రిపోర్టును కాగ్ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దీనిని పరిశీలిస్తే కాంగ్రెస్ సర్కారు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లు ఏమిటో అర్థం అవుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీతో పాటు ఇతర పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం రూ.11464.17 కోట్లు కాగా మే నెలలో రూ. 10954.96 కోట్లు మాత్రమే. ఇందులో ఏప్రిల్, మే నెలలకు కలిపి కేంద్రం పన్నుల్లో వాటాగా ఇచ్చింది కేవలం రూ.1817.74 కోట్లు మాత్రమే. ఈ రెండు నెలల్లో కేంద్రం నుంచి ఒక్క నయాపైస కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వలేదు. దీంతో తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది.

బడ్జెట్లోనూ శూన్య హస్తాలే

ఈ నెల 24వ తేదీన కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను రిశీలిస్తే కాంగ్రెస్ పాలిత ప్రాంతాలకు నిధుల కోత భారీగా ఉందని స్పష్టమవుతున్నది. కేంద్రం తీరుకు నిరసనగా తెలంగాణ రాష్ట్రం నుంచి నీతి అయోగ్ సమావేశానికి హాజరు కావద్దని అసెంబ్లీనే ఏకంగా తీర్మానం చేయాల్సి వచ్చింది. లోటు ఆర్థిక పరిస్థితికి తోడు ఏప్రిల్, మే నెలల్లో లోక్‌సభ ఎన్నికలపైనే రేవంత్‌రెడ్డి సర్కారు కేంద్రీకరించింది. అయితే.. ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేయడం లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. ఇందులో కీలకమైన రైతు భరోసా స్కీ మ్ అమలులో జాప్యం పార్లమెంటు ఎన్నికలపై పడిందన్న చర్చ రాజకీయ వర్గాలలో జరుగుతోంది. పార్లమెంటు ఎన్నికల ప్రభావమే కావచ్చు. రైతు రుణమాఫీపై నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితి కావచ్చు.. రిజర్వ్ బ్యాంకు నుంచి బాండ్ల వేలం ద్వారా తీసుకు వచ్చిన రుణాలు కావచ్చు.. రైతు రుణమాఫీని లక్ష రూపాయల లోపు వరకు అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించి నిధుల సమీకరణ ఎలా జరిగిందని పరిశీలిస్తే రిజర్వ్ బ్యాంకు నుంచి సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా జూలై 2వ తేదీన రూ.2వేల కోట్ల, 16వ తేదీన రూ.2 వేల కోట్ల, 23వ తేదీన రూ.3 వేల కోట్లు కలిపి మొత్తం ఒక్క జూలై నెలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.7 వేల కోట్ల రుణం తీసుకున్నది. ఈ నిధులనే రుణమఫీకి మళ్లించారన్న చర్చ కూడా జరుగుతోంది.

పెండింగ్‌లో కీలక హామీలు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలలో కీలకమైన పెన్షన్ల స్కీమ్ పెండింగ్ లోనే ఉన్నది. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2500 పెన్షన్, ఆసరా పెన్షన్లు రూ.4 వేలకు పెంపుతో పాటు ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు, రూ.5 లక్షల విద్యా భరోసా తదితర ఆర్థిక పరమైన గ్యారెంటీల అమలు అలాగే మిగిలింది. దీనికి తోడు రైతు రుణమాఫీ లక్ష వరకు అమలు చేస్తున్నారు. మరో లక్ష వరకు రుణమాఫీ అమలు చేయాల్సి ఉన్నది. ఇది ఇలా ఉండగా రైతు భరోసా వర్షాకాలం పంటకు ఇంత వరకు ఇవ్వలేదు. ఇప్పటికే వర్షాకాలం సీజన్ మొదలైంది. రైతులు పెట్టుబడికి ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొన్నది. వీటన్నింటికీ ఏకకాలంలో అమలు చేయడానికి భారీగా నిధులు అవసరం అవుతాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు అతి త్వరలో నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. ఈ లోగా పథకాలన్నీ గ్రౌండింగ్ కాకపోతే స్థానిక ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే ప్రమాదం కూడా ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

కేంద్రం నుంచి గ్రాంట్ లేవు

ఏప్రిల్, మే నెలలకు కాగ్ తన వెబ్ సైట్‌లో పొందుపరిచిన తెలంగాణ నివేదికను పరిశీలిస్తే కేంద్రం నుంచి నయాపైస గ్రాంట్ ఇన్ ఎయిడ్ రాలేదు. రాష్ట్ర పన్నుల ద్వారా వచ్చే ఆదాయం సరాసరిన నెలకు రూ.10 వేల కోట్లు మాత్రమే వస్తున్నట్లు అర్థం అవుతోంది. ఇందులో పాత అప్పులకు వడ్డీలు, ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సబ్సిడీలకు అగ్ర భాగం వెళుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్, మే నెలల్లో వడ్డీ కింద రూ.3,729 కోట్లు, తీసుకున్న అప్పులో అసలు కింద రూ.2040 కోట్లు చెల్లించింది. రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంకు వద్ద, ఇతర రుణ సంస్థల వద్ద కాసింత పతేరా ఉండాలంటే విధిగా క్రమం తప్పకుండా రుణవాయిదాలు చెల్లించాల్సిందే. ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తడంతోనే ఉద్యోగులకు జీతాలు మినహా ఇతర పేమెంట్స్ ఇవ్వడం లేదని సమాచారం. ఇప్పటి వరకు 4 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. అయితే.. డీఏల విషయంలో త్వరలో శుభవార్త వింటారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం మండలిలో చెప్పారు. మరోవైపు కాంట్రాక్టర్లకు చెల్లింపులు కూడా చేయలేక పోతున్నారని సమాచారం. వానకాలం రైతు బంధు ఇంకా రైతులకు చేరని పరిస్థితి ఏర్పడింది.

కేంద్రం నుంచి అదనపు నిధులు వస్తేనే..

కేంద్రం అదనపు నిధులు ఇస్తేనే స్కీములు సాఫీగా ముందుకు సాగే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే కేంద్రం తెలంగాణపై రాజకీయం ఉద్దేశంతో వివక్ష చూపుతుందని నివేదికను పరిశీలిస్తే అర్థమవుతోంది. దీనికి తోడు బడ్జెట్ ప్రతిపాదనలు అసలు విషయాన్ని తెలియజేసింది. కేంద్రం వివక్ష చూపిస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కారు స్వంత ఆదాయ వనరులు పెంచుకోవాల్సిందేనన్న చర్చ రాజకీయ, వ్యాపార వర్గాలలో జరుగుతోంది. ముఖ్యంగా ఆదాయం ఆర్జించడానికి కీలకమైన ఇన్వెస్ట్ మెంట్స్ వచ్చే విధంగా పాలసీలు తీసుకురావాల్సి ఉంటుందంటున్నారు. ఇప్పటి వరకు రేవంత్ సర్కారు రాజకీయాలపై చూపించినంత శ్రద్ధ పాలసీలపై చూపించడం లేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి రాజకీయాలు కాస్తంత పక్కన పెట్టి ప్రభుత్వానికి సొంత ఆదాయం వనరుల సేకరణపై కేంద్రీకరించాలని అంటున్నారు. ఇందుకోసం ముఖ్యంగా పవర్ పాలసీ, పెట్టుబడుల పాలసీ, పారిశ్రామిక పాలసీ, ల్యాండ్ పాలసీ తీసుకురావాల్సి ఉంటుందంటున్నారు. దీనికి తోడు హైదరాబాద్ కు కీలకమైన రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు నిచ్చే విధంగా ప్రభుత్వం వైపు నుంచి కార్యక్రమాలు లేవన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ఎల్ఆర్ఎస్, బీపీఎస్, జీవో 166 అమలుతో పాటు నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే చర్యలు చేపట్టక పోవడం వల్ల తెలంగాణకు భారీగా ఆదాయం తగ్గిందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంపై అపారమైన అవగాహన ఉన్న రేవంత్ రెడ్డి హైదరాబాద్ రియల్ వ్యాపారం ఊపందుకునే విధంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న చర్చ కూడా జరుగుతోంది. దీనివల్ల అనేక నిర్మాణ సంస్థలు పక్క రాష్ట్రమైన అమరావతిపైపు చూస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుత పరిస్థితిలో తెలంగాణ ఆదాయాన్ని రెట్టింపు చేస్తేనే మనుగడ సాధ్యం అవుతుందని, ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి అవసరమైన నిధులు వస్తాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఆక్వా రైతుకు ప్రయోజనం చేరేనా?

హైదరాబాద్,గడిచిన ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుంచి చేపలు, రొయ్యలు తదితర సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా ఏకంగా రూ.55 వేల కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది ఏకంగా 27 శాతం అధికం. ప్రపంచవ్యాప్తంగా చేపలు, రొయ్యలు తదితర సముద్ర జీవాల ఉత్పత్తిలో మన వాటా 8 శాతం వరకు ఉంది. ప్రపంచం మొత్తమ్మీద చేపలు అత్యధికంగా ఉత్పత్తయ్యే దేశాల్లో మనది మూడో స్థానం. విదేశీ మారకద్రవ్యాన్ని అత్యధికంగా సంపాదించి పెడుతుండటంతో ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన తాజా బడ్జెట్‌లో కొన్ని రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా చేపలు, రొయ్యల మేత మీద ఇప్పటివరకు ఉండే 15% కస్టమ్స్ సుంకాన్ని ఒకేసారి 5%కు తగ్గించారు. మరో రకం దిగుమతి చేసుకునే మేత మీద ఇప్పటివరకు 30% కస్టమ్స్ సుంకం ఉండగా, దాన్ని కూడా 5% చేశారు. వీటితో పాటు.. వనామీ, మోనోడాన్ రకం రొయ్యపిల్లలు (సీడ్) మీద సుంకం 10%గా ఉండేది. దీన్ని కూడా 5% చేశారు. తద్వారా.. రొయ్యల పెంపకంలో అత్యంత కీలకమైన సీడ్, ఫీడ్ ధరలు గణనీయంగా తగ్గాల్సి ఉంటుంది. రొయ్యల పెంపకంలో చెరువు లీజు, దాని నిర్వహణ, నీళ్ల పట్టడం, చెరువుల్లో ఏరియేటర్లు పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు తగినంత ఆక్సిజన్ అందించడం లాంటివి ముఖ్యమైనవి. వీటన్నింటికీ చాలా ఖర్చు అవుతుంది. దీనికితోడు.. సీజన్ల వారీగా వ్యాపించే వైరస్‌ల వల్ల కూడా రొయ్యలకు ముప్పు పొంచి ఉంటుంది. వాటి నుంచి కాపాడుకునేందుకు పలు రకాల మందులు వాడాలి. అందులోనూ యాంటీబయాటిక్స్ వాడితే విదేశాలకు ఎగుమతి చేసేందుకు పనికిరావు. అందువల్ల ఇటీవలి కాలంలో హోమియోపతి మందులను కూడా రొయ్యల చెరువులకు వాడుతున్నారు. ఈ పోకడ ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాల్లో కనిపిస్తోంది. భారతదేశం నుంచి ప్రధానంగా ఐస్‌లో ఫ్రీజ్ చేసిన రొయ్యలు ఎక్కువగా ఎగుమతి చేస్తారు. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే మొత్తం బరువులో 40%, విలువలో 70% ఇవే ఉంటాయి. ఇవి కాక మిగిలినవి చేపలు, కటిల్‌ఫిష్, ఎండుచేపలు.. ఇలాంటివి ఉంటాయి. రొయ్యల తర్వాత అత్యధికంగా ఎగుమతి అయ్యేవి ఐస్‌లో ఫ్రీజ్ చేసిన చేపలు. వీటి ఎగుమతుల విలువ దాదాపు రూ.5,500 కోట్లు. మన దేశం నుంచి ప్రధానంగా అమెరికా, యూరోపియన్ దేశాలు, చైనా లాంటి వాటికి చేపలు, రొయ్యలు ఎగుమతి అవుతుంటాయి. 2020 సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)ని ప్రారంభించింది. దీనిద్వారా చేపలు, ఇతర ఆక్వా సంపద పెంచేతీరు, ఎగుమతులను గణనీయంగా మార్చాలన్నది లక్ష్యం. 2020 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. ఆక్వా ఎగుమతుల ద్వారా లక్ష కోట్ల రూపాయల ఆదాయం సంపాదించాలని, దీని ద్వారా 50 లక్షల మందికి ఉపాధి కల్పించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎఫ్ఐడీఎఫ్) కింద రూ.20వేల కోట్లు కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బ్రీడింగ్ సెంటర్లు, ఆక్వా పార్కులు, రొయ్యల పెంపకం, ప్రాసెసింగ్ యూనిట్లు, ఫిషింగ్ హార్బర్లు, ల్యాండింగ్ సెంటర్లు, చేపల మార్కెట్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, కోల్డ్ చైన్ సదుపాయాలు, రవాణా సదుపాయాలను బలోపేతం చేసి, ఆక్వారంగంలో ఉత్పాదకతను మరింత పెంచాలన్నది ఎఫ్ఐడీఎఫ్ ప్రధాన లక్ష్యం. ఇందుకు అవసరమైన నిధులను నాబార్డ్ సమకూరుస్తుంది. ఇన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచి మద్దతు అందుతున్నా.. ఇదంతా నిజంగా ఆక్వా రైతు వరకు వెళ్తుందా అన్నదే ప్రధాన ప్రశ్న. ఉదాహరణకు ఎరువుల ధరలు బస్తాకు వంద రూపాయలు తగ్గించినట్లు కేంద్రం ప్రకటించినా, క్షేత్రస్థాయిలో రైతు వరకు వెళ్లేసరికి ఆ ప్రయోజనం దాదాపుగా అందదు. ఎరువులు, పురుగుమందుల దుకాణాలు నిర్వహించే వ్యాపారులు రైతులకు అప్పుగా ఆ సరుకులను ఇవ్వడంతో.. పెట్టుబడి కోసం ముందు, వెనక చూసే రైతులు ఆ వంద రూపాయల తగ్గింపు గురించి అడిగే ధైర్యం చెయ్యరు. సరిగ్గా అలాగే సీడ్ మీద పన్ను తగ్గించినా, ఫీడ్ మీద పన్ను భారీగా తగ్గించినా, వాటి ధరలు మళ్లీ ఆక్వారైతుకు తగ్గుతాయన్న ఆశలు ఏమాత్రం కనిపించడం లేదు. సీజన్ మొత్తం రొయ్యలను చంటిపిల్లల కంటే ఎక్కువగా చూసుకుంటూ కాపాడుకుంటూ వచ్చే రైతు.. చివరకు పట్టుబడి పట్టేసరికి అక్కడికి వచ్చిన వ్యాపారి చెప్పినదే రేటుగా ఉంటుంది. ఎకరానికి రొయ్యల సాగుకు సుమారుగా రూ. 7 లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చవుతుంది. గత కొన్నేళ్లుగా సగటున ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడి మాత్రమే వస్తోంది. రైతు దగ్గరకు వచ్చేసరికి కిలోకు కేవలం రూ.200 చొప్పున మాత్రమే ఇస్తున్నారు. కానీ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేసుకునేవారు మాత్రం కిలోకు దాదాపు



# ఎక్కడి వ్యర్థాలు అక్కడే...

హైదరాబాద్,గ్రేటర్‌లో పారిశుధ్య నిర్వహణ గాడి తప్పుతోంది. నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దాల్సిన బల్దియా అలసత్వాన్ని ప్రదర్శిస్తోంది. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, వ్యాధుల నివారణకు ఏటా రూ.300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నా..లక్ష్యాన్ని మాత్రం సాధించలేకపోతున్నారు. ఇంటింటికీ, పొడి చెత్త సేకరణ, తరచూ చెత్త వేసే ప్రాంతాలు (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు-జీవీపీ) ఎత్తివేతలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. గ్రేటర్ వ్యాప్తంగా చెత్త డబ్బాలను ఎత్తి వేయగా, ఇప్పటికీ 2640 చోట్ల చెత్త కుప్పలున్నట్లు ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) ఇటీవల నిర్వహించిన సర్వేలో తేల్చడమే అధికారుల పనితీరును ప్రశ్నిస్తోంది. ఈ నగరంలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. బస్తీలు..కాలనీల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. వివిధ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. చెత్త తరలింపు కేవలం కాగితాల్లో మాత్రమే కనిపిస్తున్నది. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ మొదలుకొని డిప్యూటీ కమిషనర్ల వరకు ఆకస్మిక పర్యటనలు లేకపోవడంతో పారిశుధ్య నిర్వహణ గాడితప్పుతోంది.

చెత్త కుప్పలే దర్శనం..

గడిచిన కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా.. పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలుపుతమన్న లక్ష్యం నీరుగారుతోంది. తరచూ చెత్త వేసే ప్రాంతాలు (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు) జీహెచ్‌సీ పరిధిలో 2640 ప్రాంతాలను గుర్తించి, వాటిని పూర్తి స్థాయిలో ఎత్తివేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో వీటికి అదనంగా కొత్తగా జీవీపీ పాయింట్లు పుట్టుకొస్తున్నాయి. స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సరిగా జరగడం లేదు. ఈ నేపథ్యంలో విజయనే పారిశుధ్యంపై ఫిర్యాదులు అధికం కావడం, ఇటీవల హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేయర్ గద్వాల్‌లక్ష్మి పారిశుధ్య నిర్వహణ ఏ మాత్రం బాగుపడలేదని, తన డివిజన్‌లో చెత్త ఎత్తడం లేదని సంబంధిత అధికారులు తెలిపారు. వాస్తవంగా వర్షాకాలంలో వ్యర్థాలు త్వరగా కుళ్లి దుర్గంధం వెదజల్లే పరిస్థితులు ఎక్కువ. అయితే చెత్తను తరలించేందుకు వర్షాకాలంలో ఏర్పాట్లు చేయడం లేదు. ఇప్పటికే మలేరియా, డెంగీ కేసులు విజృంభిస్తున్నాయి.

పర్యవేక్షణ ఏది?

ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యం అమలు కావడం లేదు. గ్రేటర్‌ను చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా దాదాపు మూడున్నరేండ్ల కిందట డస్ట్ బిన్‌లెస్ సిటీ పేరుతో చెత్త కుండీలను జీహెచ్‌పీ ఎత్తేసింది. మెరుగైన పారిశుధ్య నిర్వహణను పకడ్బందీ చేస్తూ వంద శాతం ఇంటింటి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోల సంఖ్యను పెంచారు. సుమారు 5250 స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో 4886 కాలనీల్లో 23 లక్షల గృహాల నుంచి రోజుకు 7వేల మెట్రిక్ టన్నులకు పైగా చెత్త సేకరణ జరగాలి. ఒకొక ఆటో కాలనీల వారీగా చూస్తే ఒకటి లేదా రెండు కాలనీలు గృహాల ప్రకారం గమనిస్తే ఒక అటోకు సుమారుగా 500 నుంచి 600 ఇండ్లను కేటాయించి, చెత్త సేకరణ జరపాలి. కానీ గడిచిన కొన్ని రోజులుగా స్వచ్ఛమైన ఆటోల పనితీరు సరిగా లేదు. చాలా కాలనీలకు రోజూ స్వచ్ఛ ఆటోలు రావడం లేదు. వందకు వంద శాతం స్వచ్ఛ ఆటోల అటెండెన్స్‌లో లేదు. రోజూ 1000 స్వచ్ఛ ఆటోలు పనిచేయడం లేదని.. స్వయంగా గత కమిషనర్ రోనాల్డ్ పేర్కొన్నారు. నేటికీ స్వచ్ఛమైన ఆటోల పనితీరుపై పర్యవేక్షణ లోపించింది. దీంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతున్నది. సమయ పాలన పట్టించుకోకపోవడం, చెత్త సేకరణలో వసూళ్లకు తెరలేపడం, సిటీలో ఉండాల్సిన స్వచ్ఛ ఆటోలు గ్రేటర్ సరిహద్దులు దాటుతుండటం. ఇదే విషయంపై ఇటీవల కొత్త కమిషనర్ ఆమ్రపాలి సైతం స్వచ్ఛ ఆటోల పనితీరు మెరుగుపర్చాలని, లేదంటే చర్యలు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కలిసొచ్చిందా ఢిల్లీ ధర్నా?!

అమరావతి,వై నాట్ వన్ సెవంటీ ఫైవ్ అంటూ మాజీ సీఎం జగన్ భారీగానే దెబ్బతిన్నారు. మితిమీరిన ఆత్మవిశ్వాసానికి ఏపీ ఓటర్లు బ్రేకులు వేశారు. కనీసం ప్రతిపక్షహోదా కూడా లేకుండా చేశారు. పార్టీ శ్రేణులు నిరాశా నిస్పృహతో ఉన్నారు. జగన్ పని అయిపోయింది. ఇక ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని కొందరు తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అందుకే రాష్ట్రంలో ఏ పరిస్థితినీ అంత తేలిగ్గా వదులుకోదల్చుకోలేదు జగన్. మొన్నటి రషీద్ హత్యోదంతాన్ని జాతీయ స్థాయికి తీసుకెళదామని అనుకున్నారు జగన్. ఆ మేరకు రాష్ట్రపతికి సైతం లేఖలు రాశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, తమ కార్యకర్తలపై దాడులు జరుపుతున్నారని, హత్యలకు సైతం వెనకాడటం లేదని, టీడీపీ కార్యకర్తలు గుండాలు మాదిరిగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు లేఖలు రాశారు. అదీ చాలదన్నట్లు ఢిల్లీలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి ఏపీలో శాంతి భద్రతల సమస్యను జాతీయ సమస్యగా చూపిద్దామని అనుకున్నారు జగన్.

ఇండియా కూటమి మద్దతు

జగన్ అనుకున్నది ఒకటైతే అక్కడ జరిగింది మరొకటి. రాష్ట్రంలో టీడీపీతో కలిసి పోటీచేసిన బీజేపీ ఇప్పుడు జగన్ కు ఏ రకంగా మద్దతు ఇస్తుంది. అదే జరిగింది. బీజేపీ నేతలు ఎవరూ కనీసం జగన్ ను పరామర్శించడానికి సైతం వెళ్లలేదు. అయితే మోదీకి వ్యతిరేక కూటమి అయిన ఇండియా కూటమి కి చెందిన ముఖ్య నేతలు మాత్రం జగన్ కు బాగానే మద్దతు ఇచ్చారు. ఎన్నికల ముందు జగన్ కూడా మోదీకే సపోర్టు అనే అనుమానంతో మైనారిటీ ముస్లిం ఓటర్లు జగన్ కు దూరం అయ్యారు. అది కూడా జగన్ ఓటమికి ఓ కారణం అయింది. అయితే ఊహించని రీతిలో తనకు మద్దతునిస్తున్న ఇండియా కూటమి నేతల వైఖరితో జగన్ ఆశ్చర్యపోతున్నారు. ఈ మాత్రం సపోర్టు దొరికితే చాలు ఇక కేంద్రాన్ని ఆడుకోవచ్చని జగన్ ప్లాన్. పైగా ఈ సారి కేంద్రంలో బలమైన ప్రతిపక్షంగా తయారయింది ఇండియా కూటమి. రీసెంట్ గా, దేశవ్యాప్తంగా 13 నియోజకవర్గాలలో జరిగిన ఉప ఎన్నికలలో మోదీ కూటమి కేవలం రెండు స్థానాలకే పరిమితం కాగా పది స్థానాలలో ఇండియా కూటమి జయకేతనం ఎగురవేసింది. భవిష్యత్ లో మోదీకి ప్రత్యామ్నాయం తామే నని చెప్పనట్లయింది. మొన్నటిదాకా ఎటూ తేల్చుకోలేక డైలమాలో పడ్డ జగన్ ఇప్పుడు మైండ్ సెట్ మార్చుకున్నట్లు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ తో కలసి ప్రయాణం..

ఎలాగూ ఏపీలో వైసీపీకి మద్దతుగా నిలిచే పార్టీ ఒక్కటి కూడా లేదు. ఇండియా కూటమి సహాయ సహకారాలతో ఇకపై జాతీయ స్థాయిలో ఏపీ పై ఉద్యమాలు చేసేందుకు జగన్ సన్నద్ధం అవుతున్నారు. జగన్ ఢిల్లీ ధర్నాలో ఉన్నప్పుడు సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ జగన్ కు సపోర్ట్ గా నిలిచారు. అదే సమయంలో తృణమూల్ అధినేత మమతా బెనర్జీ సైతం జగన్ కు మద్దతు తెలపడం విశేషం . పొరుగు రాష్ట్రం అయిన తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా జగన్ కు మద్దతుగా నిలిచారు. ఇంకా శివసేన నేతలు, ఎంఐఎం నేతలు జగన్ కు సపోర్ట్ గా నిలిచారు. ఏపీలో చంద్రబాబు వ్యూహంతో బీజేపీ, జనసేన కలిసి కూటమిగా పోటీచేసి అత్యధిక మెజారిటీ సాధించుకున్న రీతిలో వచ్చే ఎన్నికలలో తాను కూడా కాంగ్రెస్ కు సపోర్టు చేస్తే మళ్లీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, సీనియర్ నేతలు తమ పార్టీకి మద్దతు నిస్తారని ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది.

# కేసీఆర్ బుక్ అయ్యారా?

హైదరాబాద్,కొన్ని విషయాల్లో మాజీ మంత్రి కేటీఆర్ దూకుడు.. తొందరపాటు పార్టీకి.. పార్టీ అధినేతకు తిప్పలు తీసుకొస్తేలా మారిందా? అంటే అవుననే మాట పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఆయన వేసే అడుగుల్లో వ్యూహం మిస్ అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తొందరపాటుతో మాట్లాడే మాటలు.. ముంచుకొచ్చే ఇబ్బందిని గుర్తించని వైనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. తాజాగా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కేటీఆర్ నోటి నుంచి వచ్చిన మాటను అసరాగా చేసుకొని..సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాలు ఇప్పుడు గులాబీ బాస్ కేసీఆర్ కు కొత్త తలనొప్పిగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ముఖ్యమంత్రి రేవంత్ ను టార్గెట్ చేసే క్రమంలో ఆయన్ను ఇరుకున పెట్టేందుకు వీలుగా వ్యవహరించిన మాజీ మంత్రి కేటీఆర్ తీరు ఇప్పుడు ఆయనకే ఇబ్బందికరంగా మారింది. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్న అంశంపై జరిగిన చర్చలో భాగంగా మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ ను ఇరుకున పడేసే ప్రయత్నం చేశారు. రాష్ట్రానికి నిధులు కోసం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ తో సహా మంత్రివర్గ సభ్యులతో ఆమరణ దీక్ష చేయాలంటూ సవాలు విసిరారు. వారి దీక్షకు తమ మద్దతు ఉంటుందని చెప్పారు.నిధులు తెచ్చుడో.. కేబినెట్ సచ్చుడోనని వ్యాఖ్యానించిన కేటీఆర్ మాటలకు తోడుగా మరో మాజీ మంత్రి హరీశ్ రావు కలుగజేసుకొని.. ప్రభుత్వం అఖిల పక్షాన్ని తీసుకొని ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తే బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనూహ్యంగా రియాక్టు అయ్యారు. రాష్ట్ర ప్రయోజనాల నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్.. "చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చానని మేమెప్పుడు అబద్ధాలు చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ పది పైసలు పెట్టి అగ్గిపెట్టె కొనలేదని చెప్పలేదు. జంతర్ మంతర్ వద్దకు కేసీఆర్ ను రమ్మనండి. ప్రతిపక్షనాయకుడి హోదాలో ఆయన.. శాసన సభాపక్ష నాయకుడిగా నేను తెలంగాణకు నిధులు తెచ్చుడో.. అవసరమైతే సచ్చుడో" తేల్చుదాం" అంటూ ప్రతి సవాలు విసిరారు.సీఎం రేవంత్ నుంచి ఈ తరహా సమాధానం ఉంటుందని ఊహించని మాజీ మంత్రి కేటీఆర్ సవాలుకు ప్రతిసవాలును స్వీకరించే దానిపై మాట్లాడలేదు. కామ్ గా ఉండిపోయారు. ఇదంతా చూసిన వాళ్లు.. అసలు ఎందుకు? అనిపించుకోవటం ఎందుకు? అన్న మాటతో పాటు.. రేవంత్ ను ఇరుకున పెట్టాలని కేటీఆర్ అనుకున్న ప్రతి సందర్భంలోనూ రివర్సులో ఆయనే ఇబ్బందికి గురవుతున్న అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇప్పటికైనా కేటీఆర్ కాస్తంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే ఇలాంటి భంగపాట్లు ఉండవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఆరితేరారు !

హైదరాబాద్,పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్‌ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచారాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్‌ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్‌ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు.

# మఠం దారిలో యోగి, పావులు కదుపుతున్న మో-షా!



న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి దిమ్మతిరిగింది. గుండెకాయ వంటి ఉత్తరప్రదేశ్‌లో చెప్పుకోలేని దెబ్బ తగిలింది. దీంతో పార్టీలో చదరంగం, వైకుంఠపాళీ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఆ రాష్ట్రంలో 80 లోక్‌సభ స్థానాలకు గాను బిజెపికి 2014లో 72, గత ఎన్నికల్లో 62 రాగా ఇప్పుడు 33కు పడిపోయాయి. సమాజవాది పార్టీకి 37, దాని మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు ఆరు స్థానాలు వచ్చాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి కేశవ ప్రసాద్ మౌర్య ఎడముఖం పెడముఖంగా ఉన్నారు. యోగిని తప్పించి తిరిగి గోరఖ్‌పూర్ మఠానికి పంపేందుకు నరేంద్ర మోడీ, అమిత్ షా పూనుకున్నారనే వార్తలు గుప్పుమన్నాయి. మరోవైపు, ప్రభుత్వం మొత్తం తన వెనుకే ఉందని చూపేందుకు యోగి వరుసగా సమావేశాలు జరుపుతూ బల ప్రదర్శనకు పూనుకున్నారు. మొత్తం మీద మిగిలిన పార్టీలకూ బిజెపి పెద్ద తేడా లేదని జనాల కళ్లు తెరిపిస్తున్నారు.ఉత్తర ప్రదేశ్‌లో అయోధ్య రామాలయం ఉన్న ఫైజాబాద్‌తో సహా అనేక కీలక నియోజక వర్గాల్లో బిజెపి మట్టికరచింది. నరేంద్ర మోడీ పోటీ చేసిన వారణాసి నియోజకవర్గంలో గతంలో వచ్చిన మెజారిటీ 4.79 లక్షల నుంచి 1.52 లక్షలకు దిగజారింది. అంతా మీరే చేశారు, అన్నింటికీ మీరే కారణం అన్నట్లుగా ఓటమిని యోగి మీదకు నెట్టేందుకు పావులు కదుపుతున్నారు. అభ్యర్థుల ఎంపికలో తన ప్రమేయం లేదని యోగి చెబుతున్నారు. నిజానికి ఈ రాష్ట్ర బిజెపిలో ఎప్పటి నుంచో కుమ్ములాటలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల తరువాత యోగిని ఇంటికి పంపుతారన్న ప్రచారం ముందే ఉంది. మూడోసారి మోడీ యోగికి మూడినట్లే అనే విశ్లేషణలు వెలువడ్డాయి. ఎన్నికలలో చావు దెబ్బ తినటంతో యోగి వ్యతిరేకులకు, అనుకూలులకు కూడా మంచి ఊపు వచ్చింది.గుజరాత్‌లోని రాజ్‌కోట్ నియోజకవర్గ అభ్యర్థి, కాబినెట్ మంత్రి పురుషోత్తం రూపాల రాజపుత్రుల మీద విరుచుకుపడ్డారు. రోటీ బేటీ కా సాత్-రాజపుత్రులు బ్రిటీష్ వారికి వారి కుమార్తెలనిచ్చి వివాహాలు చేశారు, బ్రిటీష్ వారితో చేతులు కలిపారని ధ్వజమెత్తారు. ఇది గుజరాత్‌తో పాటు ఉత్తర భారతంలో రాజపుత్రులున్న చోటల్లా వారికి ఆగ్రహం తెప్పించింది. మధ్య ప్రదేశ్‌లో ఠాకూర్లను పక్కన పెట్టినట్లుగానే ఉత్తర ప్రదేశ్‌లో వికె సింగ్, నరేంద్ర సింగ్ తోమర్ వంటి కీలక నేతలను ఇంటికి పంపారు. మంత్రి రక్షణగా కనిపించే రాజనాథ్ సింగ్‌ను కూడా పక్కన పెట్టినట్లుగానే. ఆ కారణంగానే ఎక్కడా పెద్దగా మాట్లాడరు. ఆగ్రహంతో ఉన్న ఠాకూర్లను బుజ్జగించేందుకు అధిష్టానం ఇప్పుడు రాజనాథ్‌ను ఎంచుకుందని వార్తలు వచ్చాయి. వారిని సంతోషపెట్టే ప్రక్రియలో భాగంగా అమిత్ షా ఇప్పటికే కొందరు నేతలతో రహస్య మంతనాలు జరిపారు. ఠాకూర్లలో పలుకుబడి కలిగిన రాజా భయ్యాను చేరదీసి వారిలో చీలిక తెచ్చి ఠాకూర్లను విస్మరించలేదనే సందేశంతో యోగికి పోటీ నేతగా ముందుకు తెచ్చే ఎత్తుగడ ఉంది. ఈ పరిణామం మీద ఆ సామాజిక తరగతి ఎలా స్పందించింది. దీంతో యోగిని సాగనంపటం ఎలా అన్నది ఆసక్తికరంగా మారింది.ఇటీవల ఏడు రాష్ట్రాల్లో జరిగిన 13 అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పది చోట్ల 'ఇండియా' వేదిక గెలిచింది. ఉత్తర ప్రదేశ్‌లో ఓటమికి యోగి కంటే ప్రధానిగా నరేంద్రమోడీ ఎక్కువగా బాధ్యత వహించాలి. చివరకు తన మెజారిటీ తగ్గటానికి కూడా వేరే వారిని నిందిస్తే కుదరదు. యోగి ఒక్కరే సర్వస్వం కాదు అన్న సందేశం ఇచ్చేందుకు ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను అధిష్టానం నియమించింది. ప్రతి చిన్న కార్యాలయం ప్రధాని కార్యాలయం నియంత్రిస్తోందనే విమర్శలూ ఉన్నాయి. రాష్ట్ర డిజిపి నియామకంలో తనకు ఇష్టమైన వారిని ఎంచుకొనే యోగికి అవకాశం ఇవ్వటం లేదు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ఎంతో వత్తిడితో ఒకరిని నియమించిన తరువాత నలుగురు తాత్కాలిక డిజిపిలు తప్ప శాశ్వత నియామకాలు లేవు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విషయంలో కూడా అదే జరిగింది. మంత్రివర్గం నుంచి యోగి అనుకూల సూర్య ప్రతాప షాహిని తొలగించి వ్యతిరేకిగా ఉన్న శివ ప్రతాప శుక్లాకు కట్టబెట్టారు. ఒక విధంగా యోగిని పొమ్మనకుండా పొగబెట్టారు. రెండవసారి గెలిచిన తరువాత కూడా అదే జరిగింది. తీవ్రంగా వ్యతిరేకించినా ఇద్దరిని మంత్రులను చేర్చుకున్నారు. వారిలో ఒకరు ఉప ఎన్నికలో ఓడిన తరువాత సమాజవాది పార్టీలో చేరారు. ప్రస్తుతం ఇద్దరిలో ఒకరైన ఉపముఖ్యమంత్రి కేశవ ప్రసాద్ మౌర్యకు మోడీ, షా మద్దతు ఉందని, అందుకే ప్రభుత్వం కంటే పార్టీ గొప్పదని తాజాగా ధ్వజమెత్తారు.పార్టీ కార్యకర్తల బాధ తనకు తెలుసునని మౌర్య అనడాన్ని తప్పుబడుతున్నారు. అతను ఉప ముఖ్యమంత్రి కాదా ? కార్యకర్తలను పట్టించుకోవాల్సిన అవసరం లేదా ?అది చేయకుండా ప్రతికూల ప్రచారం ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు.తన పదవికి ఎసరు పెడుతున్నారు గ్రహించిన యోగి జాగ్రత్తగా పావులు కదుపుతున్నారు. ఇంతవరకు ఎక్కడా బహిరంగంగా ప్రతికూల వ్యాఖ్యలు చేయలేదు. తన అనుచరులను రంగంలోకి దించారు. ప్రభుత్వం కంటే పార్టీ గొప్పదన్న కేశవ ప్రసాద్ మౌర్య వ్యాఖ్యపై వెంటనే పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పార్టీ నేత సునీల్ భరాలా స్పందించారు. ఎన్నికలలో ఎదురుదెబ్బలు, ఓటమికి పార్టీయే కారణమని గౌరవనీయ ఉపముఖ్యమంత్రి కెపి మౌర్య వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.కనుక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలి "అని ఎక్స్' ద్వారా డిమాండ్ చేశారు. ఈ పోస్టును తొలగించేందుకు బిజెపి కేంద్ర పెద్దలు తెచ్చిన వత్తిడికి ఇప్పటివరకైతే భరాలా లొంగలేదు. గతంలో పార్టీ ఓడినపుడు కల్‌రాజ్ మిశ్రా, వినరు కతియార్ రాజీనామా చేశారు కూడా గుర్తుచేశారు. బిజెపి మురికివాడల విభాగపు జాతీయ కన్వీనర్‌గా భరాల ఉన్నారు.ఇలాంటి వారు అనేక మంది యోగి కనుసైగల కోసం ఎదురు చూస్తున్నారు. తన అనుచరులకు సీట్లు ఇవ్వకపోతే ఏం చేస్తానో చూడండి అన్నట్లుగా యోగి చూపారు. ఆయన కనుసన్నలలో నడిచే హిందూ యువ వాహిని స్వతంత్ర అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఉప ఎన్నికలలో ప్రతికూల ఫలితాలు వస్తే తనపై వేటు పడుతుందని గ్రహించిన యోగి ఆ నియోజకవర్గాలకు 16 మంది మంత్రులను కేటాయించారు. ఎన్నికలు ముగిసి వారంలో రెండు రోజులు మంత్రులు అక్కడే మకాం వేయాలని కోరారు. గెలిస్తే తన ప్రతిభ లేకపోతే మంత్రులు సరిగా పనిచేయలేదని చెప్పారు.ఆకస్మికంగా ప్రభుత్వం మీద జనాలకు ఆగ్రహం దారితీసిన పరిస్థితులు ఏమిటంటూ బిజెపి ఎంఎల్‌సి దేవేంద్ర ప్రతాప్ సింగ్‌కు సిఎంకు లేఖ రాశారు. రాష్ట్రంలో పరిస్థితి దారుణంగా ఉన్నందున కేంద్ర నాయకత్వం జోక్యం చేసుకోవాలన్న ఎంఎల్‌ఏ రమేష్ మిశ్రా వీడియో వైరల్ అవుతోంది. బిజెపి మిత్ర పక్షం నిషాద్ నేత సంజరు నిషాద్ కూడా యోగిపై ధ్వజమెత్తారు. బుల్డోజర్లను మాఫియాలు, భూ కబ్జాదారులపై ప్రయోగించాలి తప్ప తగిన పత్రాలు లేని ఇళ్లు కూల్చివేతకు ఉపయోగించరాదని, అలా చేస్తే ఎన్నికల్లో మనల్ని ఓడించేందుకు వారు సంఘటితం అవుతారని, అలాంటి అధికారులు అలాంటి కూల్చివేతలకు కట్టుబడి ఉన్నారని అన్నారు. అతి విశ్వాసం, ఓట్ల బదిలీ మన అంచనాలను దెబ్బ తీశాయి. ఫైజాబాద్ (అయోధ్య ఉన్న నియోజకవర్గం) వంటి గట్టి ప్రాంతాలు ఓడిపోవడానికి కొన్ని కులాలు దూరం కావడమే కారణమని, ఓబిసి కులాల, దళితుల మద్దతు తిరిగి రావాలంటే ఓబిసి నేత, ఉప ముఖ్యమంత్రి, ఆర్‌ఎస్‌ఎస్ మద్దతు ఉన్న మౌర్యకు పెద్ద పదవి ఇవ్వాల్సి ఉంటుందని యోగి వ్యతిరేకులు ప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలతో పాటు పది స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి, తరువాత యోగికి ఉద్వాసన ఖాయమని చెబుతున్నారు. అధికారం అందరినీ కలిపి ఉంచుతుంది. దానికి ముప్పు సూచనలు కనిపిస్తే అసలు రంగు తెలుస్తుంది. ఇప్పుడు ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు దీన్నే వెల్లడిస్తున్నాయి.

# ఉద్యోగాల కల్పనకు బడ్జెట్ ప్రాధాన్యం



గత మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ నరేంద్ర మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలను, రాజకీయ అనివార్యతలనే కాక, దేశంలో నెలకొని ఉన్న నిరుద్యోగ సంక్షోభానికి అద్దం పట్టింది. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు అత్యధికంగా కేటాయింపులు జరపడం ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం సంతరించు కుంది. ఈ రెండు రాష్ట్రాలలోని పాలక పక్షాల మీద ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధారపడు తున్నందువల్ల, ఈ కేటాయింపులు అనివార్యం అయినట్టు కనిపిస్తోంది. ఈసారి బడ్జెట్‌లో ఉద్యోగాల సృష్టికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం దేశంలో తీవ్రస్థాయిలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను ప్రతిబింబించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న నిరుద్యోగ సమ స్యను అత్యవసరంగా పరిష్కరించే ప్రయత్నం చేయడాన్ని ఒక ఆర్థిక అవసరంగా, రాజకీయ సవాలుగా పరిగణించవచ్చు.దేశంలో నిరుద్యోగ సమస్య చాలా కాలంగా అపరిష్కృతంగా ఉండిపోయిందనడంలో సందేహం లేదు. ఆర్థిక మాంద్యం, కోవిడ్ మహమ్మారి కారణంగా నిరుద్యోగ సమస్య మరింత జటిలంగా మారింది. దేశం అగ్రరాజ్యాలతో సమానంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నా, స్టాక్ మార్కెట్లు విజృంభిస్తున్నా నిరుద్యోగ సమస్య ఉధృతమవుతోందే తప్ప తగ్గే సూచనలు కనిపిం చడం లేదు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగాల సృష్టికి ప్రత్యేకంగా పొందుపరచిన కొన్ని అంశాలు ఈ సమస్యను ఏ మేరకు పరిష్కరిస్తాయన్నది వేచి చూడాలి. ఈ ప్రశ్నకు వెను వెంటనే సమాధానం దొరికే అవకాశం లేదు కానీ, కనీసం ఈ సమస్య పరిష్కారానికి ప్రాధా న్యం ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించాలి. ఈ సమస్య తీవ్రతను గుర్తించడమే పెద్ద విశేషంగా చెప్పుకోవాలి. స్వల్ప కాలంలో అర్థవంతమైన, గౌరవప్రదమైన ఉద్యోగాలను సృష్టించడానికి కూడా బడ్జెట్ పరంగా ప్రయత్నం ప్రారంభమైంది.జనాభా పెరుగుదలకు తగ్గట్టుగా విద్యాధిక యువతీ యువకులకు ఉద్యోగాలు సృష్టిం చడం పైన కేంద్రం దృష్టి పెట్టడంతో దేశవ్యాప్తంగా దీని మీదకు చర్చ మళ్లింది. నైపుణ్యాలను పెంచడానికి, ప్రోత్సాహకాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడంతో పాటు, పెట్టుబడులు పెంచడంతో పాటు, చిత్త శుద్ధితో వ్యవహరించడం కూడా తప్పనిసరిగా జరగాలి. మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థనొక దానిని ఏర్పాటు చేయడం జరుగుతుందని బడ్జెట్ ప్రతిపాదిం చింది. అయితే, ప్రాథమిక సదుపా యాల కల్పన రంగం మీద పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ రంగం సిద్ధంగా లేకపోవడంతో ఈ ప్రతిపాదన ఎంత వరకూ అమలు జరుగు తుందన్నది సందేహాస్పదమే. ఇక అరకొర చర్యల ద్వారా మానవ మూలధనం అభివృద్ధి చెందడం జరిగే పని కాదు. రేపటి తరం ఉద్యోగాలకు ఇప్పటి తరం విద్యార్థులను తయారు చేయగలిగినంత సామర్థ్యం ప్రస్తుత విద్యా వ్యవస్థకు లేదు. ఇందుకుఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవడం కూడా సాధ్యం కాదు. విద్యారంగాన్ని ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్ద డానికి దీర్ఘకాలిక ప్రయత్నాలు, ప్రణాళికలు అవసరం. ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకో వాల్సి ఉంటుంది. వీటన్నిటికీ భారీ నిధులు, పెట్టుబడుల అవసరం ఉంటుంది. ద్రవ్యలోటును, ప్రభుత్వ రుణాలను తగ్గించడం మీద ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ ఆధారపడి ఉంటుంది. పన్నేతర ఆదాయాన్ని 35.78 శాతం పెంచడం ద్వారా ఆదాయ లోటును జీడీపీలో 0.8 శాతం వరకూ తగ్గించడం జరిగింది కానీ, దీన్ని మరింతగా తగ్గించడానికి ప్రయత్నాలు చేయాల్సి ఉంది. రిజర్వు బ్యాంకు నుంచి భారీగా నిధులు తరలి రావడం వల్ల ఈ లోటు బాగా తగ్గడానికి అవకాశం ఏర్పడింది. మొత్తం మీద రెవెన్యూ లోటు తగ్గడంతో ద్రవ్యలోటు కూడా చాలావరకు తగ్గింది. ఇక పన్నుల వల్ల నికరంగా లభించే ఆదాయం 2023-24లో 10.5 శాతం పెరగగా, ఈ ఏడాది అది 11.7 శాతం పెరిగింది. పన్నుల వ్యవస్థలో మార్పులు, చేర్పుల వల్ల 1.1 శాతానికి మించి పెరుగుదల లేకపోవడం ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పెద్దగా దోహదం చేయదు. మొత్తం మీద కొద్దిగా కష్టసాధ్యమైన విషయమే అయినప్పటికీ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్రం చర్యలు తీసుకోవడం అభినందించదగ్గ విషయంగానే పరిగణించాల్సి ఉంటుంది.

## జూరాలకు పోటెత్తిన వరద..

మహబూబ్‌నగర్: గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 42 గేట్లు ఎత్తివేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2.06 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. జలాశయం నుంచి 1.97 లక్షల క్యూక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇందులో స్పిల్‌వే ద్వారా 1.69 లక్షల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 24,201 క్యూసెక్కులు, నెట్టెంపాడు లిఫ్ట్‌కు 1500 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.జూరాల పూర్తిస్థాయి నీటిట్టం 318.51 మీటర్లు కాగా ఇప్పుడు 316.71 మీటర్ల వద్ద నీరు ఉన్నది. అదేవిధంగా ప్రాజెక్టులో 9.65 టీఎంసీల నీటి నిల్వకుగాను ప్రస్తుతం 6.23 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.ఇక ఎగువన మహారాష్ట్రలో ఉన్న ఆల్మట్టి నుంచి 2.25 లక్షల

# మేకలు కాస్తున్న విద్యా సరస్వతికి రేవంత్ భారీ సాయం

హైదరాబాద్ : తెలంగాణ విద్యార్థులు పరీక్షలు ఏదైనా ర్యాంకుల్లో ముందు వరుసలో ఉంటున్నారు. నీట్, ఐఐటీ, జేఈఈతోపాటు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటుతున్నారు. జాతీయస్థాయిలో ప్రముఖ విద్యా సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారు. చదువులను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇందుకు గూగుల్, విప్రో లాంటి మల్టీనేషనల్ కంపెనీల సీఈవోలే ఉదాహరణ. అయితే కొంతమంది చదువుల తల్లి కటాక్షం ఉన్నా.. లక్ష్మీ కటాక్షం లేకుండా ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. ఎలాంటి కోచింగ్, ఆర్థిక సపోర్టు లేకుండా వాటిని అధిగమించి ఉత్తమ ర్యాకుంగు సాధించడంతోపాటు ఉన్నత విద్యాసంస్థల్లో సీటు సాధిస్తున్నారు. అయితే ఆ కోర్సులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిధిలోకి రాకపోవడం, ఇతర రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో లేకపోవడం వంటి కారణాలతో ఉన్నత విద్యకు అవసరమయ్యే ఫీజులు కట్టలేకపోతున్నారు. దీంతో చదువులకు దూరమవుతున్నారు. బాగా చదవకోవాలని ఆశపడుతున్నా పరిస్థితులు మాత్రం అనుకూలించక వారి ప్రతిభ అడవి కాచిన వెన్నెలలాగే మారుతోంది.తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఓ యువతి ఐఐటీలో సీటు వచ్చినా చదువుకోలేని పరిస్థితి ఉంది. పైచదువులు చదువుకోవాలని ఆసక్తి ఉన్నా, ప్రతిభ ఉన్నా చదువుకోలేని పరిస్థితి వచ్చింది. వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు విద్యార్థిని కూడా ఇదే పరిస్థితి నెలకొంది. తండాకు చెందిన బదావత్ రాములు-సరోజ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు డిగ్రీ వరకు చదువుకుని తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబర్చింది. ఎస్టీ కేటగిరీలో%% 824వ ర్యాంక్ సాధించింది. ఆమెకు పాట్నా ఐఐటీలో సీటు లభించింది. అయితే రూ.3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఇంట్లో పెంచుతున్న మేకలను కాస్తోంది.

సమీపిస్తున్న గడువు..

మధులత పాట్నా ఐఐటీలో సీటు పొందాలంటే జూలై 27వ తేదీలోగా ఫీజు చెల్లించాలి. లేదంటే సీటు రద్దవుతుంది. వ్యవసాయం చేసుకుంటూ ముగ్గురు బిడ్డలను చదివించాడు మధులత తండ్రి రాములు. మధులతను ఐఐటీ చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలు సాయం చేస్తేనే చదవిస్తానంటున్నాడు. దాతలు సాయం చేస్తే గిరిజనబిడ్డకు ఉన్నత విద్య అభ్యసించే అవకాశం దక్కుతుందని తల్లిదండ్రులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలోనే రాముల కుటుంబం ఉంటోంది.

స్పందించిన సీఎంవో..

మధులత పరిస్థితిపై మీడియాలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన సీఎంవో వెంటనే విద్యార్థిని వివరాలు ఆరా తీసింది. తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి మధులతకు తక్షణ సాయంగా రూ.1.50 లక్షలు అందించాలని ఆదేశించారు. పేదరికంతో ఉన్నత చదువులకు దూరమయ్యే విద్యార్థులకు ఈ సాయం కొనసాగించాలని స్పష్టం చేశారు. సీఎం సహాయంతో మధులత ఐఐటీ చదివే అవేందుకు మార్గం సుగమమైంది. పలువురు దాతలు కూడా విద్యార్థిని చదువుకు ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు.మండలం గోనే నాయక్ తండాకు విద్యార్థిని కూడా ఇదే పరిస్థితి నెలకొంది. తండాకు చెందిన బదావత్ రాములు-సరోజ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు అమ్మాయిలు డిగ్రీ వరకు చదువుకుని తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్‌లో ప్రతిభ కనబర్చింది. ఎస్టీ కేటగిరీలో%% 824వ ర్యాంక్ సాధించింది. ఆమెకు పాట్నా ఐఐటీలో సీటు లభించింది. అయితే రూ.3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఇంట్లో పెంచుతున్న మేకలను కాస్తోంది.

# కరుణించని వరుణుడు

రంగారెడ్డి జిల్లా: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులు నెల్కొన్నాయి. ఇప్పటి వరకు భారీవర్షం కురిసిన దాఖలాలు లేవు. వర్షాకాలం ప్రారంభమై 50 రోజులు దాటిపోయింది. రికార్డు స్థాయిలో వర్షం లేకపోవడంతో సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు అంతంత మాత్రమే ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే తప్పా భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు లేవు. వ్యవసాయం ముందుకు సాగాలంటే భారీ వర్షాలు కురవాల్సిందే. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో సాధారణ వర్షాపాతమే నమోదవుతుండగా, వికారాబాద్ జిల్లాలో మాత్రం కాస్త నయం అనే విధంగా వర్షాలు కురుస్తున్నాయి.

అడవులు అంతరించిపోవడమే..

హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా విస్తరించి ఉంది. వ్యవసాయ భూములను కూడా ప్లాట్లుగా విభజించి నిర్మాణాల చేపడుతున్నారు. ఒకప్పుడు చెట్లతో నిండుగా కనిపించే శివారు ప్రాంతాలు ఎడారిగా మారిపోయాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 33 శాతం మేర అటవీ సంపద ఉండేది. ప్రస్తుతం అడవులు అంతరించిపోవడంతో ఐదు శాతం కూడా లేని పరిస్థితి. ప్రతి ఏటా దాదాపుగా 80 లక్షల మేర మొక్కలు నాటుతున్నారు. అటవీ సంపద దక్కుతున్న నేపథ్యంలో జిల్లాలో వర్షాల సంఖ్య కూడా ఘననీయంగా తగ్గుతోంది.

సాగుకు ఉపయోగపడే వర్షాలు లేవు..

వానాకాలం సీజన్ ప్రారంభమై నెలన్నర దాటిపోయింది. సాగుకు ఉపయోగపడే వర్షాలు ఇంతవరకు పడలేదు. సెంటిమీటర్ల మేర వర్షం కురిసిన పరిస్థితులు లేవు. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో సాగునీటి ప్రాజెక్టులు లేవు. అంతా వర్షాలపైనే ఆధారపడి సాగు చేయాల్సిన పరిస్థితి. పుష్కలంగా వర్షాలు కురిస్తే తప్పా బోరుబావుల్లోకి నీరు చేరే పరిస్థితులు లేవు.

రంగారెడ్డిలో..

ఈ సారి ఆశించిన మేర వర్షాలు కురవ లేదు. రంగారెడ్డి జిల్లా పరిధిలో 27 మండలాలున్నాయి. ఇందులో 23 మండలాల పరిధిలో సాధారణ వర్షపాతమే నమోదయింది. నాలుగు మండలాల పరిధిలో మరింత తక్కువ వర్షం కురిసింది. జూన్‌లో సాధారణ 94 మిల్లిమీటర్ల వర్షపాతానికి 97 మిల్లిమీటర్లు కురిసింది. ఈ నెలలో 146.6 మిల్లిమీటర్లు సాధారణ వర్షపాతం కాగా ఇప్పటివరకు 121.9 మిల్లిమీటర్ల వర్షం మాత్రమే కురిసింది.

మేడ్చల్ మల్కాజ్‌గిరిలో

మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో 14 మండలాల పరిధిలో సాధారణ వర్షమే కురవగా కేవలం ఒక్క మండలంలోనే సాధారణ వర్షపాతానికి మించి వర్షం కురిసింది. ఈ జిల్లాలో 20 మండలాలుండగా ఇందులో 16 మండలాల పరిధిలో సాధారణ వర్షపాతానికి మించి వర్షం కురిసింది.

సాగుపై తీవ్ర ప్రభావం

ఆశించినమేర వర్షాలు కురవకపోవడంతో సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పరిధిలో రికార్డు స్థాయిలో వ్యవసాయం కొనసాగుతుండగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో వ్యవసాయం చాలా వరకు తగ్గిపోయింది.

# వైఎస్ జగన్ ఢిల్లీ ధర్నాతో చిక్కుల్లో పడ్డారా?




అమరావతి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెక్స్ట్ ఏం చేయబోతున్నారు? ఆయన అనుకునేది ఒకటైతే.. జరిగేది మరోలా ఉంది. దీంతో నెక్స్ట్ ఏం చేయాలి? ఎలా చేయాలి? అనే దానిపై కిందా మీదా పడుతున్నారు. ఇంతకీ జగన్ ఏం ప్లాన్ చేస్తున్నాడు..? అవి ఎలా బెడిసి కొడుతున్నాయి? జగన్ నెక్స్ట్ ఎవరిని టార్గెట్ చేయనున్నారు? అన్ని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..వైఎస్ జగన్ ఢిల్లీలో ధర్నా చేశారు. చెప్పిన రీజన్.. ఏపీలో అధికార పార్టీ నేతల జులుం పెరిగింది. వైసీపీ కార్యకర్తలను అయితే హత్య చేస్తున్నారు.. లేదంటే ఇబ్బంది పెడుతున్నారు. మరి జగన్ అసలు టార్గెట్ ఏంటి? నేషనల్ వైడ్‌గా కూటమి ప్రభుత్వ ఇమేజ్‌ను డ్యామేజ్‌ను చేసే ఎత్తుగడ.. దేశం మొత్తం వైసీపీ గురించి చర్చ జరగడం.. ఏపీలో శాంతి, భద్రతలు అదుపులో లేవు.. ఈ ధర్నాను అడ్డం పెట్టుకొని కేంద్ర పెద్దలతో మంతనాలు జరపడం.. కానీ లక్ష్యం నెరవేరిందా? దీనికి ఆన్సరే.. అనుకున్నదొకటి అయితే.. అయ్యింది మరోకటి అనేది..నిజానికి జగన్ బీజేపీకి అనుకూలంగా ఉంటారు. అది ఆయనకున్న ప్రత్యేక అభిమానమో.. ప్రత్యేక అవసరమో.. రీజన్ ఏంటో తెలియదు కానీ.. బీజేపీ బిల్లులకు ఆయన మద్దతు తెలిపిన ఘటనలు అనేకం.. కానీ ఢిల్లీ ధర్నాలో ఆయన తెలిసి చేశారో.. తెలియక దానంతట అదే జరిగిందో తెలియదు కానీ.. కొన్ని విచిత్ర సంఘటనలు జరిగాయి. అదే.. ఇండీ కూటమి నేతలంతా ఏకపక్షంగా మద్దతు పలికారు. అంటే కాంగ్రెస్ పార్టీ నేతలెవరూ రాలేదనుకుఓండి. కానీ కూటమి నేతలు జగన్‌కు మద్దతు తెలపడం అనూహ్యమనే చెప్పాలి. ఇప్పుడీ ఘటనతో జగన్‌కు నవ్వాలో.. ఏడవాలో తెలియని పరిస్థితి తీసుకొచ్చింది. ఇండియా కూటమిలో చేరాలని జగన్‌కు ఇన్విటేషన్ వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై జగన్ స్పందన ఏమిటి అనేది ఇంకా తెలియదు.. ఖచ్చితంగా నో అనే అంటారు. ఎందుకంటే జగన్ ఎప్పుడైతే ఇండి కూటమిలో అడుగు పెడతారో.. ఆయనకు సంబంధించిన చాలా ఫైల్స్‌ను కేంద్రం కదలించే అవకాశం ఉంటుంది. దీంతో ఆయన పరిస్థితి ముందుకెళ్తే నుయ్యి.. వెనక్కి వెళ్తే గొయ్యి అన్నట్టుగా ఉంటుంది. 2014 నుంచి జగన్ బీజేపీకి మద్దతుగానే ఉన్నారు. 2014లో ఎన్డీఏ కూటమిలో టీడీపీ ఉన్నప్పటికీ ఆయన పరోక్షంగా బీజేపీతో సంబంధాలు కొనసాగించారు. కానీ బీజేపీతో పొత్తులు పెట్టుకోలేని పరిస్థితి జగన్‌ది. అందుకే నేరుగా ఎన్డీఏ కూటమిలో చేరలేని పరిస్థితి జగన్‌ది.. నిజానికి ఇండీ కూటమి ఆయనకు ఓటు బ్యాంక్ పరంగా సేఫ్.. కానీ బీజేపీని కాదంటే జరగబోయే పరిణామాల్ని ఎదుర్కోవడం కష్టం. అంతేగాకుండా కాంగ్రెస్ వైసీపీకి వెల్‌కమ్ చెప్పే పరిస్థితి అయితే లేదు. ఎందుకంటే ఏపీలో బలపడాలన్నది కాంగ్రెస్ ఆలోచన.. ఇప్పటికే ఆయన చెల్లి.. షర్మిలను రంగంలోకి దించింది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీని కూటమిలో చేర్చుకునేందుకు ససేమీరా ఒప్పుకోదు కాంగ్రెస్.. కాబట్టి ఆయన కూటమితో కలిసి అడుగులు వేసే పరిస్థితి లేదు. ఇక్కడ కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతిస్తామని గతంలో జగన్ ప్రకటించారు. కానీ ఎన్డీఏ కూటమి వైపు నుంచి ఆయన ఎలాగూ సపోర్టు వచ్చే అవకాశం లేదు. కూటమిలో టీడీపీ, జనసేన ఉన్నాయి కాబట్టి. మొత్తానికైతే ఢిల్లీ ధర్నాతో ఆయన ఇరుక్కుపోయారనిపిస్తోంది. ఏపీలో ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వం.. ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండీ కూటమి నేతల్ని పిలిచి ధర్నా చేశారు. నిజానికి ధర్నా ముగిసిన తర్వాత నాలుగైదు రోజులు ఆయన ఢిల్లీలోనే ఉండాలనుకున్నారు. పలువురు బీజేపీ నేతలను కలిసి మాట్లాడుకున్నారు. కానీ ఇండి కూటమి నేతల ఎంట్రీతో.. ఆయన ఇప్పుడు ప్లాన్ రివర్స్ అయ్యింది. దీంతో వెంటనే అమరావతికి వచ్చేశారు.మరి నెక్స్ట్ ఏంటి? జగన్ ఏం చేయబోతున్నారు? వినుకొండ వెళ్లి అక్కడ ఆందోళన చేశారు. అదే అంశంపై ఇప్పుడు ఢిల్లీలో కూడా ఆందోళనలు పూర్తయ్యాయి. మరి నెక్స్ట్ జగన్ ఏ టాపిక్‌ను తీసుకోబోతున్నారు? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే నిత్యం ఏదో టాపిక్‌తో ప్రజల్లో ఉండకపోతే పార్టీ మనుగడ కష్టమయ్యే పరిస్థితి..దీంతో తాడేపల్లిలో ఇప్పటికే వ్యూహరచన కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. అయితే జగన్ శాంతి, భద్రతల ఇష్యూనే తలకెత్తుకొని ప్రజల్లోకి వచ్చే అవకాశాలే కనిపిస్తున్నాయి. మరి ప్రజలు దీనిని ఏమేర రీసివ్ చేసుకుంటారో చూడాలి.

# చట్టాలపై పన్ను రాష్ట్రాల అధికారం..: సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు



న్యూఢిల్లీ,నిబంధనలపై పన్ను విధించే చట్టబద్ధమైన అధికారం ఉన్న రాష్ట్రాల చట్టసభలకు, పార్లమెంటుకు ఈ అధికారం ఉండదని సుప్రీంకోర్టు చారిత్రక తీర్పును ఇచ్చింది. పన్నులకు దక్కే రాయల్టీ అనేది కోర్టు స్పష్టం చేసింది. కేంద్రం, నిర్ధరణల మధ్య వివాదంగా ఉన్న ఈ అంశంపై గురువారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ఆమోదాన్ని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 8:1 మెజారిటీతో తీర్పు వెలువరించింది. మొదటి జాబితా 54వ ఎంట్రీ నిబంధనలపై పన్ను రాజ్యాంగం విధించిన చట్టబద్ధమైన అధికారం పార్లమెంటుకు ఉండదని ధర్మాసనం చేర్చబడింది. అయితే, రెండో జాబితాలోని 50వ ఎంట్రీ ప్రకారం.. దానిపై పరిమితులు, షరతులు, మార్గదర్శకాలతో పాటు నిషేధం కూడా విధించే అధికారం ఉంది. 1989లో ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

కేంద్రం తిరిగిచ్చేలా సూచన: రాష్ట్రాల వినతి

గనులు, ఖనిజాలపై వివరాలకు దక్కే రాయల్టీ అనేది పన్ను కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. లీజు పొందిన వ్యక్తి హక్కులను అనుభవిస్తున్నందుకు ఒక ఒప్పందం ప్రకారం చెల్లించేదే రాయల్టీ అని నిర్ధారించబడింది. కాగా, గతానికి కూడా వర్తించేలా ఈ తీర్పు అమలయ్యేలా చూడాలని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు గణనలు, గనులపై పన్నుల రూపంలో వసూలు చేసిన వేల కోట్ల రూపాయలను తిరిగి ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనాన్ని నిర్ధారిస్తుంది. కోర్టుల విజ్ఞప్తిని తరపున విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యతిరేకించారు. ఇలా చేస్తే భారీ ప్రభావం పడుతుందని, ఇక నుంచి తీర్పు అమలయ్యేలా ఆదేశాలు ఇవ్వబడిన ధర్మాసనాన్ని సూచిస్తుంది. ఈ విషయమై రాతపూర్వకంగా స్పందన తెలియజేయాల్సిందిగా కేంద్రానికి సూచనలకు జూలై 31న కోర్టు గడుపుతుంది. కాగా, న్యాయమూర్తి బీవై నాగరత్న మాత్రం మిగిలిన న్యాయమూర్తుల అభిప్రాయంతో విభేదించారు.

35 ఏండ్ల వివాదం కొలిక్కి

ఖనిజ వనరుల మీద వచ్చే ఆదాయంపై కేంద్రం, నివేదికల మధ్య 35 ఏండ్లుగా ఉన్న వివాదానికి సుప్రీంకోర్టు ఈ తీర్పుతో ముగిసింది. రాయల్టీని కూడా పన్ను కిందనే చూడాలని, మైన్స్, మినరల్స్ డెవెలప్‌మెంట్ ఆండ్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం ఖనిజ పన్నులు విధించే అధికారం రాష్ట్ర చట్టసభలకు ఉండదని 1989లో సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 2004లో మాత్రం ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం.. రాయల్టీ అనేది పన్ను కాదని మరో తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై రాజ్యాంగ ధర్మాసనం గురువారం ఇచ్చిన తీర్పు కీలకంగా మారింది.

# 4 రాష్ట్రాల్లో వైరస్..



న్యూఢిల్లీ, : నిఫా, జికా, చాందీపురా ప్రాణాంతక వైరస్‌లు భారత్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు ఉత్తర భారతదేశంలో గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు చాందీపురా వైరస్‌తో సతమతమవుతుంటే, మహారాష్ట్రలో జికా వైరస్ విజృంభిస్తోంది. వీటికి తోడు కేరళలో నిఫా వైరస్ జోరు పెంచింది. మొత్తానికి 3 ప్రాణాంతక వైరస్‌లు 4 రాష్ట్రాలను వణికిస్తున్నాయి. తాగాగా గుజరాత్‌లో 50మంది చాందీపురా వైరస్ బారిన పడితే..వారిలో 16 మంది మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. గుజరాత్‌లో రోజు రోజుకూ చాందీపురా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. దాని పొరుగున ఉన్న మహారాష్ట్ర 2021 నుంచి అత్యధిక సంఖ్యలో జికా వైరస్ కేసులతో పోరాడుతోంది. మరోవైపు కేరళ రాష్ట్రంలో మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు నిఫా వైరస్ సోకి మరణించడంతో కేరళ ప్రభుత్వం వైరస్ నివారణ చర్యలను వేగవంతం చేస్తోంది. ఇది అంటువ్యాధి కావడంతో వైరస్ విస్తరించకుండా కేరళ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది.మహారాష్ట్రలో 2021 నుండి జికా వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజాగా జూలై 19 నాటికి అత్యధికంగా 38 జికా ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. పూణే జిల్లాలో 28 కేసులు నమోదవ్వగా.. కేరళలో కూడా పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఇటు కర్ణాటకలో జికా వైరస్ కారణంగా మరణం సంభవించింది. గర్భిణీ స్త్రీలు మరియు వారికి పుట్టబోయే పిల్లలకు తీవ్రమైన ప్రమాదాలకు ప్రసిద్ధి చెందిన జికా వైరస్ కేరళ, కర్ణాటకలో మొదట బయటపడింది,కనుగొనబడింది. ఈ వైరస్‌ల యొక్క వేగవంతమైన వ్యాప్తి భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. జికా వైరస్ ప్రధానంగా దోమ కాటు ద్వారా, అలాగే రక్తమార్పిడి, లైంగిక సంపర్కం, తల్లి పాలివ్వడం ద్వారా వ్యాపిస్తుంది, ఈ వైరస్ దేశవ్యాప్తంగా ఆందోళనను రేకెత్తిస్తోంది.నిఫా వైరస్ సోకి మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు మృతి చెందడంతో కేరళలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపా వైరస్ (ఔతిఎ)ని జూనోటిక్ వైరస్ అని వర్ణించింది, అంటే ఇది జంతువుల నుండి మనుషులకు సంక్రమిస్తుంది. ఇది కలుషితమైన ఆహారం లేదా ప్రత్యక్షంగా వ్యక్తి-నుంచి-వ్యక్తి పరిచయం ద్వారా కూడా వ్యాపిస్తుంది. పండ్ల గబ్బిలాలు వైరస్ యొక్క సాధారణ వాహకాలు, గబ్బిలాల లాలాజలం లేదా మూత్రం ద్వారా కలుషితమైన పండ్లను తినడం ద్వారా మానవులకు నిఫా వైరస్ సోకుతుంది. ప్రస్తుతం కేరళ ప్రభుత్వ నివేదిక ప్రకారం మరణించిన బాలుడి ప్రాథమిక సంప్రదింపు జాబితాలో 350 మంది ఉన్నారు, 100 మంది హై-రిస్క్‌గా వర్గీకరించబడ్డారు. అదనంగా, పశుసంవర్ధక శాఖ వైరస్ కోసం పందులతో సహా జంతువులను పరీక్షిస్తోంది. మలప్పురానికి చెందిన 68 ఏళ్ల వ్యక్తి, నిఫా వైరస్ లాంటి లక్షణాలతో మరణించిన బాలుడితో సంబంధం లేని పరిస్థితిలో కోజికోడ్ మెడికల్ కాలేజీలో చేరాడు.మహారాష్ట్రలోని ఓ గ్రామం పేరుతో చాందీపురా వైరస్‌కి ఆపేరు వచ్చింది. 1965లో ఈ వైరస్ బయటపడింది. ఈ వైరస్‌కి రాబిస్‌కు కారణమయ్యే వైరస్‌లతో దగ్గరి సంబంధం ఉంది. చాందీపురా వైరస్ ప్రభావం ప్రచారంపై ప్రజలకు అవగాహన చాలా తక్కువగా ఉంది. ఇది తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుంది, ముఖ్యంగా పిల్లలకు అధిక జ్వరం, మూర్ఛలు, అతిసారం, వాంతులు అకస్మాత్తుగా ప్రారంభమవుతాయి. తీవ్రమైన సందర్భాల్లో చాందీపురా వైరస్ సంక్రమణ కోమాతో పాటు మరణానికి దారితీస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం, ఎన్సెఫాలిటిస్, మెదడు వాపు సోకిన వారిలో మరణానికి ఈ వైరస్ ప్రధాన కారణంగా తెలుస్తోంది. గుజరాత్ ప్రస్తుతం చాందీపురా వైరస్ వ్యాప్తిని ఎదుర్కొంటోంది. వైరస్ సోకిన సాండ్‌ఫ్లైస్ లేదా డ్రైన్‌ఫ్లైస్ నుంచి కాటు ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా చాందీపురా 50 కేసులు నమోదైతే వారిలో 16 మంది మరణించారు. వైరస్‌ని ఎదుర్కోవడానికి అక్కడి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రభావిత జిల్లాల్లో మలాథియాన్ పౌడర్‌ను పిచికారీ చేస్తున్నారు. జ్వరసంబంధమైన కేసులకు ఇంటెన్సివ్ చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత వైరస్ వ్యాప్తి చెందకుండా ఉ ఒడేందుకు నర్సులతో పాటు ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు వంటి అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం, చందీపురా వైరస్‌కు నిర్దిష్ట యాంటీవైరల్ చికిత్స లేదు, కాబట్టి రోగలక్షణ నిర్వహణపై దృష్టి సారించడంతో పాటు సంక్లిష్టతలను నివారించడంలో సహాయక సంరక్షణ అవసరం.హైదరాబాద్‌లో నార్వాక్ వైరస్ విజృంభిస్తోంది. గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి నార్వాక్ బాధితులు క్యూ కడుతున్నారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే? ఆస్పత్రిలో చేర్పించి వైద్యులు. చికిత్స అందిస్తున్నారు. మరీ ముఖ్యంగా చిన్నారుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, కలుషిత ఆహారం, కలుషిత నీళ్లు తీసుకోవడం వల్ల ఈ వైరస్ ప్రబలుతుందని వైద్యులు అంటున్నారు . తీవ్రమైన డీహైడ్రేషన్, నిస్సత్తువ, ఏం తినలేని పరిస్థితి ఉంటే మాత్రమే ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని చెబుతున్నారు.

# సునీత టార్గెట్ పూర్తయినట్టేనా



కడప, : వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత అనుకున్నది సాధించారు. జగన్ ప్రభుత్వాన్ని దించేయాలని అనుకున్నారు. జగన్ ఓటమికి తాను కూడా కొంత కారణమయ్యారని చెప్పకతప్పదు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తన తండ్రి వైఎస్ వివేకా హత్యపై నిజానిజాలు నిగ్గుతేల్చాలని ఆమె గత నాలుగేళ్ల పెద్ద యుద్ధమే చేశారు. న్యాయపరంగా హత్య కేసుపై పోరాటం చేశారు. హత్య కేసును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని సుప్రీంను ఆశ్రయించారు. అలాగే నిందితుల బెయిల్ ను రద్దు చేయాలని పెద్దయెత్తున పోరాటం చేశారు. అప్పటి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిరోజూ మీడియా సమావేశాలతో హోరెత్తిం చేవారు. . ఇక ఎన్నికల సమయంలో కడప జిల్లాలో తన సోదరి వైఎస్ షర్మిలతో కలసి విస్తృతంగా ప్రచారం చేశారు.

జగన్ ను పులివెందులలో ఓడించాలని, ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని గద్దించారు. అలాగే వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా ఓడించి వైఎస్ వివేకా ఆత్మకు శాంతి చేకూర్చాలని పదే పదే గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు పిలుపు నిచ్చారు. అయితే అందులో ఒకటి సాధ్యమంది. తన సోదరుడు జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో ఒక పాత్రనయితే పోషించగలిగారు. ఇక పులివెందులలో జగన్ ను ఓడించడంలో, కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని పరాజయం పాలు చేయడంలో మాత్రం ఆమె సక్సెస్ కాలేకపోయారు. కడప జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీకి కేవలం మూడు శాసనసభ స్థానాలు వచ్చాయంటే ఖచ్చితంగా వైఎస్ సునీత ప్రభావం కొంత చూపించిందని అనేవాళ్లు చాలా మంది ఉన్నారు. ఎందుకంటే 2019 మార్చి 14వ తేదీన ఆయన పులివెందులలోని ఆయన సొంత గృహంలో దారుణ హత్యకు గురయినప్పటికీ ఇంత వరకూ ఆయన హత్యకు గల కారణాలు తెలియరాలేదు. అలాగే హంతకులు ఎవరు? ఎవరు హత్యచేయించారన్న దానిపై కూడా క్లారిటీ లేదు. దాదాపు ఆరేళ్లు గడుస్తున్నా అంతూ పొంతూ లేకుండా కేసు నడుస్తుంది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ను కాదని వైఎస్ సునీత న్యాయస్థానాన్ని ఆశ్రయించి సీబీఐ విచారణకు ఆదేశించేలా శ్రమించారు. కానీ ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మారింది. తాను ఈ కేసులో ఆరోపణలు చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డి మరోసారి కడప ఎంపీగా విజయం సాధించారు. కేంద్రంలో మాత్రం ప్రభుత్వం మారలేదు. అయితే వైఎస్ సునీత వాయిస్ ఇప్పుడు ఎక్కడా వినిపించడం లేదు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న తన టాస్క్ ముగిసిపోయినట్లు ఆమె వ్యవహరిస్తున్నారని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తన సోదరుడి ప్రభుత్వం చేసిన పోరాటం ఇప్పుడు ఏమయిందని కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులే కావడంతో కొన్ని రోజులు ఆగాలని ఆమె నిర్ణయించుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. మొత్తం సిస్టర్ సునీత వాయిస్ వినిపించకపోవడం ఏపీ రాజకీయాలలో హాట్ టాపిక్ గానే మారింది.

# 20 ఏళ్ల తర్వాత ఏపీకి మంచి బడ్జెట్...



విజయవాడ, : కేంద్ర బడ్జెట్ ప్రకటన తర్వాత దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ , బీహార్ గురించి చర్చ జరుగుతోంది. ఈ రెండు రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించారని అంటున్నారు. బీహార్ గురించి పక్కన పెడితే ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకమే. ఎన్నో సమస్యల్లో ఉన్న రాష్ట్రానికి ఊపిరి పోసేలా నిధుల కేటాయింపు ఉంది. గత ఐరవై ఏళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ అనే పదం కేంద్ర బడ్జెట్‌లో వినిపించేది కాదు. చివరికి రాష్ట్ర విభజన తర్వాత కూడా. ఎందుకిలా అంటే.. అది రాష్ట్రాల బడ్జెట్ కాదని.. కేంద్ర బడ్జెట్ అని.. వాదించేవారు. అయితే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేకమైన కేటాయింపులు చేసేవారు. ఆ జాబితాలో ఎప్పుడూ లేదు. ఇప్పుడు ఎన్నికలు లేకపోయినా ఆంధ్రప్రదేశ్ పేరు మార్మోగిపోయింది. ఎప్పుడో వాజ్ పేయి హయాంలో చంద్రబాబు ఢిల్లీలో చక్రం తిప్పినప్పుడు ఏపీకి కేంద్ర నిధులు ఎక్కువగా వచ్చేవి. మళ్లీ ఇప్పుడే సాధ్యమయ్యాయి. కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ పదవుల్ని త్యాగం చేసి అయినా సరే మంచి ప్యాకేజీని రాష్ట్రం కోసం సాధించగలిగిందని అనుకోవచ్చు. దాదాపుగా ఊపిరి పోయిన అమరావతికి కేంద్రం నిధుల ఆక్సీజన్ ఇచ్చింది. అమరావతికి మళ్లీ ఎదగడానికి కేంద్రం నిధులు ప్రకటించింది. ఏకంగా పదిహేను వేల కోట్ల రూపాయలు సమకూరుస్తా మని ప్రకటించిది. అయితే కేంద్ర నగదు బదిలీ చేయదని.. అప్పు ఇస్తుందని కొంత మంది వాదిస్తున్నారు. అది గ్రాంట్ అయినా.. అప్పు అయినా.. నేరుగా అలోకేట్ చేసినా.. సరే అమరావతికి పదిహేను వేల కోట్ల అందబోతున్నాయి. ఏ రూపంలో ఇచ్చినా కేంద్రమే అత్యధికంగా తిరిగి చెల్లిస్తుంది. విభజన చట్టంలో భాగంగా సాయం చేస్తున్నామని నిర్మలా సీతారామన్ చాలా స్పష్టంగా చెప్పారు. అమరావతికి ఎప్పుడో పునాదులు పడ్డాయి. కాబట్టి అక్కడ్నుంచి నిర్మించడమే మిగిలింది. నిధుల సమస్య ఉండదు. ఇక అమరావతి పరుగులు పెట్టనుంది. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు. నిధులన్నీ పూర్తిగా నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు. అయితే కొన్ని విషయాల్లో కేంద్రం సహకారం అవసరం. బడ్జెట్‌లో చెప్పిన దాని ప్రకారం పోలవరం వల్ల దేశానికి ఆహార భద్రత పోలవరం ప్రాజెక్టు వల్ల వస్తుంది. ఈ విషయంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించబోతోంది. ఐదేళ్లుగా నిర్మాణం ఆగిపోవడం వల్ల పోలవరం ప్రాజెక్టుకు అనేక సమస్యలు వచ్చాయి. వాటన్నింటినీ క్లియర్ చేసి.. వరద తగ్గగానే నిర్మాణాలు ప్రారంభించేందుకు చంద్రబాబు సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేసుకునే చాన్స్ ఉంది. హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ రెండు కారిడార్లలో పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పిస్తే పారిశ్రామికంగా ఏపీ తిరుగులేని విధంగా ఎదిగే అవకాశం ఉంటుంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎలా చూసినా.. గత ఇరవై ఏళ్ల కాలంలో బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అనే ప్రస్తావనే వినిపించేది కాదు.కానీ ఈ సారి మారుమోగిపోయింది. ఇది ఏపీకి మంచి రోజులు తెచ్చిందని అనుకోవచ్చు.

# తిరుమలను మించి షిర్డీ సాయి నాథునికి ఆదాయం




షిర్డీ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశుడి ఆదాయంతో శిర్డీ సాయికి పోటీ ఏర్పడింది. గురుపూర్ణిమ సందర్భంగా ఈ నెల 20న ప్రారంభమైన ఉత్సవాలు మూడు రోజులపాటు జరిగాయి. ఒక్క రోజే శిర్డీ సాయికి రూ.6 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. భక్తుల నుంచి విరాళాలు వివిధ రూపాల్లో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ సీఈఓ గోరక్షా గాడిల్కర్ మాట్లాడుతూ.. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి 2 లక్షల మంది భక్తులు తరలివచ్చారని తెలిపారు.“ గురుపూర్ణిమ సందర్భంగా ఆలయానికి రూ. 2 కోట్ల 50 లక్షలకుపైగా నగదు వచ్చింది. రూ. కోటికి పైగా విరాళం సమకూరగా, డెబిట్/క్రెడిట్ కార్డులు, ఆన్‌లైన్ విరాళాలు, చెక్కులు, మనీ ఆర్డర్‌ల ద్వారా సుమారు రూ. 2 కోట్ల విరాళాలు అందాయి. కొంతమంది భక్తులు రూ. 10 లక్షలకు పైగా విలువైన బంగారం, వెండిని విరాళంగా ఇచ్చారు. లడ్డూ కవర్ల విక్రయం ద్వారా ఆలయ ట్రస్టు రూ.62 లక్షలకు పైగా వసూలు చేసింది. ప్రత్యేక క్యూలో వెళ్లి బాబాను త్వరగా దర్శించుకోవాలనుకునేవారికి రూ. 200 ప్రత్యేక టికెట్లు జారీ చేశాం” అని గాడిల్కర్ పేర్కొన్నారు.మూడు రోజుల పండుగ సందర్భంగా శిర్డీ పట్టణం భక్తులతో కిటకిటలాడింది. ఉత్సవాల ప్రధాన రోజైన జులై 21న జపాన్‌కు చెందిన 18 మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి బాబా ఆశీస్సులు తీసుకున్నారు. వీరంతా గత 10 సంవత్సరాలుగా ఏటా శిర్డీని దర్శించుకుంటున్నారు.ఉత్సవాల సందర్భంగా సాయి ప్రసాదాలయంలో లక్ష 90 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులను కల్పించామని ఆయన అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంలో 5 వేల మందికి పైగా భక్తులకు చికిత్స అందించామని, కొందరు రక్తదానం కూడా చేసినట్లు వివరించారు

.థీమ్ పార్క్ కోసం రూ.40 కోట్లు..

సాయిబాబా జీవితం ఆధారంగా థీమ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు శిర్డీ పురపాలక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.40 కోట్లు మంజూరు చేసింది. ఈ థీమ్ పార్క్‌లో సాయిబాబా జీవితం గురించి లేజర్ షో ఏర్పాటు చేస్తారు. దాదాపు 22 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపొందనుంది. ఇది శిర్డీని సందర్శించే భక్తులకు అదనపు ఆకర్షణగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో భక్తుల సౌకర్యార్థం మరిన్ని ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com